ప్రజాశక్తి

బుధవారం 24 మే 2023 8 పేజీలు

గుంటూరు పల్నాడు

ప్రజా ప్రతినిధులు ధ్వజం

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి రజిని, వేదికపై చైర్‌పర్సన్ హెనీక్రిస్టినా, కలెక్టర్ తదితరులు

పలు సమస్యలపై జెడ్‌పి సమావేశంలో ప్రస్తావన

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో జెడ్‌పి హాలులో మంగళవారం జరిగింది. సమావేశానికి చైర్‌పర్సన్ కత్తెర హెనీక్రిస్టినా అధ్యక్షత వహించగా జిల్లాలో నెలకొన్న పలు సమస్యలను జెడ్‌పిటిసిలు, ఎంపిపిలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు ప్రస్తావించారు. జెడ్‌పిటిసిలు, ఎంపిపిలు తమ మండలంలో సమస్యలను ప్రముఖంగా ప్రస్తావించారు.

నకిలీ విత్తనాలు అరికట్టండి : కెఎస్ లక్ష్మణరావు

నకిలీ విత్తనాలను అరికట్టాలని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు కోరారు. గత ఖరీఫ్‌లో క్రోసూరు, అచ్చంపేట మండలాల్లో నకిలీ విత్తనాల సరఫరా జరిగినట్టు నిర్ధారణ అయినా ఇంత వరకు రైతులకు పరిహారం అందలేదన్నారు. పసుపు పంట మద్దతు ధరకు కొనుగోలు చేసేలా చూడాలని కోరారు. ఇటీవల అకాల వర్షాలకు పంటలు దెబ్బతిన్నాయని, పంట నష్టం అంచనాలు ప్రభుత్వానికి పంపిచారా? లేదా? గత ఏడాది గుంటూరు జిల్లాలో 41 వేల మందికి కౌలు రైతు కార్డులను ప్రభుత్వం ఇస్తే ఇప్పటి వరకు బ్యాంకులు కేవలం 4,010 మందికి రుణాలు ఇచ్చారని, ఈ ఏడాది లో 68 వేల మంది కౌలు రైతులకు రుణాలను అందించేందుకు లక్ష్యంగా పెట్టుకున్నారని, వారిలో ఎక్కువ మంది ఎస్సి,ఎస్టి, బి,సీ రైతులు ఉన్నారని ఆయా సామాజిక వర్గాల వారికి కనీసం రూ.100 కోట్లు వరకు రుణం ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో జెడ్‌పి విద్యార్థులు మంచి

2లో

పాడెను మోస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు తదితరులు

ఎర్రజెండా ముద్దుబిడ్డ సాంబశివరావుకు అశ్రునివాళి

- అంతిమయాత్రలో భారీగా హాజరైన సిపిఎం శ్రేణులు
- ఎర్రజెండాలు, విప్లవ జోహార్లతో అంతిమయాత్ర

5లో

చురుగ్గా సిఎం సభ ఏర్పాట్లు

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని ప్రాంతం వెంకటపాలెంలో పేదలకు ఇళ్ల పట్టాలను ఈనెల 26న సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పంపిణీ చేయనున్న విషయం తెలిసిందే. ఇందుకోసం వెంకటపాలెంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి గుడికి సమీపంలో సీడ్ యాక్సెస్ రోడ్డు పక్కన బహిరంగ సభ నిర్వహించనున్నారు. 20 ఎకరాల్లో సభ, గ్యాలరీ తదితర ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. ఎన్టీఆర్, గుంటూరు జిల్లాలకు చెందిన పేదలకు స్థలం పంపిణీతో పాటు కొంతమంది టిడ్కో గృహ లబ్ధిదారులకు ఇళ్ల కేటాయింపుకు సంబంధించిన పట్టాలు ముఖ్యమంత్రి అందజేస్తారని అధికారులు చెబుతున్నారు. సభ ఏర్పాట్లను సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, ఎంపి నందిగం సురేష్, ఎమ్మెల్సీ అప్పిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్, వైసిపి తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ మంగళవారం పరిశీలించారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోంని, అందులో భాగంగానే 50 వేలమందికి ఇంటి పట్టాలను అందజేస్తోందని అన్నారు. ఇదిలా ఉండగా సభ గడువు సమీస్తున్నందున రాజధాని గ్రామాల్లోని ఆర్-5 జోన్, ఆర్-3 జోన్‌లో ప్లాట్ల అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని అధికారులు అంటున్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున సభకు తరలి వస్తారని వైసిపి నాయకులు చెబుతున్నారు.

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

ఉపాధి హామీ పరిరక్షణ కోసం 29న ధర్నా

ప్రజాశక్తి-సత్తెనపల్లి

ఉపాధి హామీ చట్టం పరిరక్షణ, పట్టిష్ట అమలు కోసం పల్నాడు కలెక్టరేట్ వద్ద ఈనెల 29న నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె.రోశయ్య, ఎ.లక్ష్మీశ్వరరెడ్డి కోరారు. ఈ మేరకు కరపత్రాన్ని స్థానిక పుతుంబాక భవన్ ఆవరణలో మంగళవారం ఆవిష్కరించి మాట్లాడారు. ప్రజాతంత్ర శక్తులు, వ్యవసాయ కార్మిక సంఘం 60-70 ఏళ్లపాటు చేసిన పోరాట ఫలితంగా 2005లో వామపక్షాల వత్తిడితే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం వచ్చిందని చెప్పారు. ఈ చట్టం అమలులో లోపాలు, ఇతర సమస్యలపై సంఘం ఎప్పటికప్పుడు పోరాడుతోందని చెప్పారు. అయితే కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక చట్టాన్ని నిర్వీర్యం చేస్తోందని, రాష్ట్ర ప్రభుత్వ అధికారాలను బలహీన పరుస్తోందని చెప్పారు. బడ్జెట్‌లో నిధుల కోతతోపాటు పని వేళల్లో మార్పులు, బయోమెట్రిక్ విధానం, మేట్‌ల వ్యవస్థ రద్దు, అలవెన్స్‌ల రద్దు వంటి చర్యలు చేపట్టిందన్నారు. వీటన్నింటి నేపథ్యంలో పనులకు కూలీలు దూరమవుతున్నారయని చెప్పారు. ఉపాధి హామీ చట్టం వచ్చిన తరువాత వలసలు తగ్గాయని, ప్రస్తుత పరిస్థితుల్లో కూలీలకు పని దినాలను 200 రోజులకు కూలిని రూ.600 పెంచాలని, పట్టణాలకూ ఈ చట్టాన్ని విస్తరించాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలపై చేపట్టిన ధర్నాలో కూలీలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు పి.ఆశీర్వాదం, బి.బాలకోటయ్య, కె.నాగేశ్వరరావు, డి.సుజాత, పి.సైదాఖాన్, వై.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ బదిలీలకు

నేటి నుండి దరఖాస్తులు స్వీకరణ

ప్రజాశక్తి-గుంటూరు

ఉమ్మడి గుంటూరు జిల్లాలో 2022-23 విద్యా సంవత్సరం ముగింపు తేదీ నాటికి ఒక నిర్దిష్ట పాఠశాలలో 5 విద్యా సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయులు, ఒక నిర్దిష్ట పాఠశాలలో 8 విద్యా సంవత్సరాలు పూర్తి చేసుకున్న స్కూల్ అసిస్టెంట్లు, సెకండరీ గ్రేడ్ టీచర్లు, తప్పనిసరిగా బదిలీ కావాల్సిన వారు మే 24 నుండి 26వ తేదీలోగా బదిలీల కోసం తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి పి.శైలజ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన జారీ చేశారు. ఈ విషయంలో ఉప విద్యాశాఖ అధికారులు, ఎంఇఒలు, హెచ్‌ఎంలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన అప్లికేషన్లను సంబంధిత డిడిఒలకు అందించాలని, డిడిఒలు, డిప్యూటీ డిఇఒలు, డిఇఒ కార్యాలయంపైన ఆర్జేడి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లలో ఈనెల 27వ తేదీలోగా అందించాల్సి ఉంటుందని తెలిపారు.

విష్ణువర్ధన్‌రెడ్డికి స్వీట్లు తినిపిస్తున్న సోదరి

విష్ణువర్ధన్‌రెడ్డికి యుపిఎస్‌సిలో 292 ర్యాంకు

పల్నాడులోనే ప్రాథమిక విద్యాభ్యాసం

ప్రజాశక్తి - రెంటచింతల

పల్నాడు జిల్లాతో అనుబంధం ఉన్న విష్ణువర్ధన్‌రెడ్డి యుపిఎస్‌సిలో 292వ ర్యాంకు సాధించారు. విష్ణువర్ధన్‌రెడ్డి తండ్రి పాలువాయి నరసింహారెడ్డి స్థానిక సాగర్‌మాత జూనియర్ కాలేజీలో చాలాకాలం లెక్చరర్‌గా పనిచేశారు. తల్లి పద్మ ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలుగా పని చేశారు. వీరు ప్రస్తుతం విజయవాడలో పనిచేస్తున్నారు. వీరి కుమారుడైన విష్ణువర్ధన్‌రెడ్డి 8వ తరగతి వరకు స్థానిక సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియంలో చదివారు. అనంతరం విజయవాడలో చదివారు. బీటెక్‌ను బిట్స్ పిలాని (గోవా)లో పూర్తి చేశారు. 2020లో నిర్వహించిన యుపిఎస్‌సి పరీక్షల్లో ఐఎఫ్‌ఎస్ (ఇండియన్ ఫారెస్ట్ సర్వీసు)లో మూడో ర్యాంకు సాధించి ప్రస్తుతం డెహ్రాడూన్‌లో శిక్షణ పొందుతున్నారు. విష్ణువర్ధన్‌రెడ్డి ర్యాంకు సాధించడంపై సాగర్‌మాత కాలేజీ, ప్రభుత్వ పాఠశాల అధ్యాపకులు, ఉపాధ్యాయులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

కూతురే కొట్టి వెళ్లగొడుతోంది..

ఎమ్మెల్యే సుచరిత ఎదుట వృద్ధురాలి ఆవేదన

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

వృద్ధాప్యంతో ఇబ్బంది పడుతున్న తనను కుమార్తె మరింత అగచాట్లు పాలు చేస్తోందని తరచూ కొడుతూ ఇంట్లో ఉండనీయకుండా వేధిస్తోందని ఎమ్మెల్యే ఎదుట వృద్ధురాలు ఆవేదనకు గరయ్యారు. వాలంటీర్లకు సత్కారంలో భాగంగా నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడుకు ఎమ్మెల్యే సుచరిత మంగళవారం వచ్చారు. తొలుత స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఉన్న ఎమ్మెల్యేను కొత్త ఆదిలక్ష్మీ అనే వృద్ధురాలు కలిసి తన గోడును వెళ్లబోసుకున్నారు. తన భర్త చనిపోయాడని, పెద్ద కుమార్తె తన భర్త, బిడ్డలతో తనవద్దే ఉంటోందని చెప్పారు. ఇప్పటికే వయస్సు మళ్లిన తనను జాగ్రత్తగా చూసుకోవాల్సిన కుమార్తె హింసలు పెడుతోందని, కాళ్లపైనా కొట్టి ఉంట్లో ఉండనీయడం లేదని వాపోయారు. దీనిపై తాను పోలీసులను గతంలోనే సంప్రదించానని, వారు ఆమెను పిలిచి మాట్లాడినా పరిస్థితిలో మార్పు రావడం లేదని చెప్పారు. ఈ వయసులో తానెక్కడికి వెళ్లగలనని, తనకు న్యాయం చేయాలని కన్నీటితో చేతులు జోడించి ఎమ్మెల్యేను వేడుకున్నారు. ఎమ్మెల్యే స్పందిస్తూ వృద్ధురాలికి వెంటనే న్యాయం చేయాలని స్థానిక ఎస్ఐకు చెప్పారు.

ఎమ్మెల్యేకు గాయాలను చూపి విలపిస్తున్న వృద్ధురాలు

విద్యుత్ కోతలపై టిడిపి ఆందోళన

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

విద్యుత్ కోతలను నిరసిస్తూ టిడిపి మండల అధ్యక్షులు గింజుపల్లి శివరాం ప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక సబ్ స్టేషన్ వద్ద మంగళవారం ఆందోళన చేపట్టారు. నాయకులు మాట్లాడుతూ ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారాన్ని మోపిన ప్రభుత్వం మరోవైపు ఉక్కపోతలకు గురిచేస్తోందని విమర్శించారు. కోతలు లేకుండా 24 గంటలూ విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కె.పెంటరెడ్డి, సుబ్బరెడ్డి, భాగ్యారావు, విసుబ్బారావు, సిహెచ్.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీకాంత్, వి.నాగరాజు, ఎం.రవి పాల్గొన్నారు.

వేసవి శిబిరంలో యోగా శిక్షణ

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా మంగళవారం యోగా క్లాసులు నిర్వహించారు. యోగా మాస్టారు బి.నాగేశ్వరరావు యోగా నేర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, జ్ఞాపకశక్తి పెరగడానికి యోగా దోహదపడుతుందన్నారు. పిల్లలు ప్రతిరోజూ ఉదయాన్నే వీటిని అమలు చేస్తే చదువుపై ఏకాగ్రత పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి నాగూర్‌బాషా పాల్గొన్నారు.

తాడేపల్లిలో ఇళ్ల స్థలాలు ఎంతమందికి?

- పట్టాలేనా స్థలాలు కూడా ఇస్తారా?
- పుష్కర బాధితులకు న్యాయం జరిగేదెప్పుడు?
- ఇళ్ల స్థలాలపై పేదల్లో అనేక సందేహాలు

ప్రజాశక్తి-తాడేపల్లి

రాజధాని అమరావతిలో రాష్ట్రప్రభుత్వం పెద్దఎత్తున ఇళ్లపట్టాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో భాగంగా తాడేపల్లి పట్టణంలో సుమారు 6,540 మందికి ఇళ్లస్థలాలు ఇచ్చి పట్టాలు ఇస్తామని అధికారులు చెబుతున్నారు. పట్టాలిచ్చి స్థలాలు అప్పుజెబుతారా అనే సందిగ్ధం లబ్దిదారుల్లో నెలకొంది. మూడేళ్ల కిందట తాడేపల్లి పట్టణంలో ఇళ్లపట్టాల పేరుతో సిఎం జగన్ బొమ్మతో సుమారు ఆరు వేల మందికి హామీపత్రాలు ఇచ్చారు. అలా ఇచ్చిన వారి పేర్లు కూడా నేడు లబ్దిదారుల జాబితాలో ఉన్నాయో లేదో తెలియడంలేదు. కృష్ణా పుష్కరాల సందర్భంగా సీతానగరంలో ఇళ్లు తీసేసిన బాధితులందరికీ 245 మందికి ప్రస్తుతం పట్టాల పంపిణీలో న్యాయం జరుగుతుందా? అనేది స్థానికులను వేధిస్తున్న ప్రశ్న. తాడేపల్లిలో ఇటీవల కొండ చుట్టూ ఉన్న 291 సర్వే నెంబర్‌ను 15 జోన్లుగా విభజించి లబ్దిదారులను గుర్తించారు. వారందరికీ ప్రస్తుతం ఇళ్లపట్టాలు అందజేస్తారా? లేదా? అనేది తెలియాల్సి ఉంది.

తాడేపల్లి పట్టణంలో ఇరిగేషన్, కొండ పోరంబోకు, ఫారెస్టు ప్రాంతాల్లో సుమారు పది వేల కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. వీరందరినీ ఖాళీ చేయించి వేరే చోట పట్టాలు ఇస్తే ఇప్పుడున్న తాడేపల్లిలో మూడొంతుల భాగం ఎగిరిపోతుంది. పై ప్రాంతాల్లో నివశిస్తున్న వారిని పట్టాల పంపిణీ కార్యక్రమం ఉందని, సభకు రావాలని, బస్సులు పెడుతున్నామని ప్రభుత్వ అధికారులు కిందిస్థాయి సిబ్బంది చేత చెప్పిస్తున్నారు. ఇది సభను జయప్రదం చేయడానికి, పట్టాలు ఇవ్వడానికా? అనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. ఇవిగాక రైల్వే స్థలాల్లో 1900 కుటుంబాల వారు నివాసం ఉంటున్నారు. వీరందరినీ రెగ్యులరైజేషన్ చేసి పట్టాలిచ్చి అక్కడే ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సిపిఎం డిమాండ్ చేస్తోంది. వీరి సంగతేమిటో కూడా అంతుపట్టకుండా ఉంది. వీరందరికీ పట్టాలిస్తారా, సెంటు భూమి ఇస్తారా? అని సందేహాలు నెలకొన్నాయి. భూములు తీసుకోవడానికైతే వీరు ఇష్టపడటంలేదు. ప్రభుత్వ, రెవెన్యూ, పోరంబోకు, రైల్వే స్థలాల్లో నివాసముంటున్న వారికి అక్కడే ఉండే విధంగా రెగ్యులరైజేషన్ చేసి పట్టాలివ్వాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. 40 ఏళ్ల నుంచి నివాసముంటున్న తాము ఇల్లు నిర్మించుకుని ప్రభుత్వం అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించిన తరువాత వేరే ప్రాంతంలో స్థలాలు అక్కర్లేదనే వాదన వినిపిస్తోంది. కొండ ప్రాంతంలో నివాసం ఉంటున్న ఇళ్ల లబ్ధిదారులకు పట్టాలిచ్చి క్రయవిక్రయాలకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.

సమావేశమైన సిపిఎం నాయకులు

ప్రతి కుటుంబానికి రెండు సెంట్లు ఇవ్వాలి : సిపిఎం

ప్రభుత్వం పేదలకు పంపిణీ చేస్తున్న ఇళ్లస్థలాలకు సంబంధించి ప్రతి కుటుంబానికి రెండు సెంట్లు భూమి ఇచ్చి వారికి పట్టా ఇవ్వాలని సిపిఎం పట్టణ కమిటీ డిమాండ్ చేసింది. ఆ మేరకు మంగళవారం దొంతిరెడ్డి శ్రీనివాసకుమారి అధ్యక్షతన జరిగిన సిపిఎం పట్టణ కమిటీ సమావేశం తీర్మానించింది. ఫారెస్టు, కొండ పోరంబోకు, పిడబ్ల్యుడి, అసైన్డ్ భూముల్లో నివాసం ఉంటున్న వారికి స్థలాలను రెగ్యులరైజేషన్ చేసి వారికి పట్టాలివ్వాలని డిమాండ్ చేసింది. రైల్వే స్థలాలను ప్రభుత్వమే కొనుగోలు చేసి రెగ్యులరైజేషన్ చేయాలని కోరింది. కొండ ప్రాంతంలో నివాసం ఉంటున్న ఇళ్ల లబ్దిదారులకు కూడా గతంలో ప్రభుత్వ అధికారులు సర్వే చేసిన దాని ప్రకారం ఆ స్థలాలను అక్కడే రెగ్యులరైజేషన్ చేసి పట్టాలివ్వాలని కోరింది. సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు, నాయకులు కె.కరుణాకరరావు, వి.దుర్గారావు, కె.మేరి, డివి భాస్కరరెడ్డి, బాబూరావు, ఎం.శ్రీనివాసరెడ్డి, శాస్త్రి పాల్గొన్నారు.

చిరు వ్యాపారులకు టిఫిన్ బండ్లు అందజేత

ప్రజాశక్తి-తాడేపల్లి

పెనుమాకకు చెందిన కొండూరు మరియమ్మ, జమ్ముడుగాని జోసెఫ్ (బాబు) అనే చిరు వ్యాపారులకు ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి సమకూర్చిన టిఫిన్ బడల్లను స్థానిక వైసిపి నాయకులు మంగళవారం అందించారు. రోజుకు రూ.50 అద్దె చెల్లించి బండ్లు తెచ్చుకుంటున్నామని, ఇది ఆర్థిక భారంగా మారిన నేపథ్యంలో ఎమ్మెల్యేను సంప్రదించగా వీటిని సమకూర్చారని నాయకులు చెప్పారు.

ప్రజా ప్రతినిధులు ధ్వజం

(మొదటి పేజీ తరువాయి)

ఫలితాలు సాధించారని, కస్తూరిబా, గురుకుల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మరింత పర్యవేక్షణ ఉండేలా చూడాలని కోరారు. ఉపాధ్యాయులను డిప్యుటేషన్ విధులను కేటాయించవద్దని సూచించారు. పల్నాడు జిల్లాలో వరికపూడిశెల ఎత్తిపోతల ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు వచ్చాయని తొలుత నిధులు విడుదల చేసి టెండర్లు పిలవాలని కోరారు. గుంటూరు ఛానల్ విస్తరణ పెదనందిపాడు వరకు విస్తరించడం వలన సుమారు 60 వేల ఎకరాలకు సాగునీరు, 60 గ్రామాలకు తాగు నీరు వస్తుందని, దీనికి సంబంధించిన భూ సేకరణకు రూ.113 కోట్లు అంచనాలతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని, వెంటనే నిధులు విడుదల అయ్యేలా చూడాలన్నారు.

మిర్చి విత్తనాల బ్లాక్ మార్కెట్‌ను అరికట్టాలి : మర్రి రాజశేఖర్

ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ మిరప విత్తనాలు బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు రైతులకు అంటగడుతున్నారని, రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేసేలా తగిన ఏర్పాట్లు చేపట్టాలని కోరారు. రైతులకు అవసరమయ్యే విత్తనాల్లో 20 శాతం మాత్రమే ఆర్‌బికెలా ద్వారా సరఫరా చేస్తే మిగతా విత్తనాలు బ్లాక్‌లో కొనుగోలు చేసుకోవాల్సి వస్తుందన్నారు. రైతులకు ఎంత అవసరమో అంత సరఫరా చేయాలన్నారు. రొంపిచర్ల జెడ్‌పిటిసి నారాయణరెడ్డి మాట్లాడుతూ విత్తన కంపెనీలతో ఇంత వరకు ఒప్పందం చేసుకోకుండా ఖరీఫ్‌లో విత్తనాలు ఆర్‌బికెల ద్వారా ఎలా ఇస్తారని ప్రశ్నించారు. బోయపాలెం -ఫిరంగిపురం రహదారి పనులు ఒకవైపునే వేశారని, మిగతా వైపు వదిలి వేశారని వెంటనే ఆ పనులు జరిగేలా చూడాలని కోరారు. ఉన్నవ - గొట్టిపాడు రహదారి పొడవున ఏర్పడిన గుంతలను వెంటనే మరమత్తులు చేయించాలన్నారు.

ఆర్‌బికెల ద్వారా విత్తనాల సరఫరాకు చర్యలు : మంత్రి రజని

రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని మాట్లాడుతూ ప్రతి గ్రామంలో రైతు గ్రూపులను ఏర్పాటు చేశామని, ఎక్కడైనా సమస్య వస్తే వ్యవసాయ శాఖ అధికారులకు తెలియజేయాలని సూచించారు. గ్రామాల్లోని రైతులకు ఆ గ్రామంలోనే కావాల్సిన విత్తనాలు ఆర్‌బికెల ద్వారా అందిస్తున్నారని, విత్తనాల కొరత ఎక్కడా రాకుండా జిల్లా కలెక్టర్‌లు పర్యవేక్షించాలని చెప్పారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో విద్యా విధానంలో సంస్కరణలు, నాడు-నేడు ద్వారా పాఠశాలలు ఆధునీకరించడం, వసతుల కల్పన, పౌష్టికాహారం సరఫరాతో పదవ తరగతితో కార్పొరేట్ స్కూల్స్‌తో సమానంగా ఉత్తీర్ణత సాధ్యమైనట్లు చెప్పారు. అత్యధిక మార్కులు సాధించిన వారికి జగనన్న ఆణిముత్యాల్లో ఈ నెల 25న నగదు బహుమతులు ఇస్తామని తెలిపారు. వరికపూడిశెల తొలి విడత నిధులు, గుంటూరు ఛానల్ విస్తరణ నిధుల విడుదలకు కృషి చేస్తామన్నారు.

అన్ని మండలాలకు సమానంగా నిధులు : చైర్‌పర్సన్

జెడ్‌పి చైర్‌పర్సన్ మాట్లాడుతూ అన్ని మండలాలకు సమానంగా నిధులు ఇస్తామన్నారు. జిల్లాలో ప్రధానంగా వ్యవసాయం, అనుబంధ శాఖల అభివృద్ధితో పాటు, విద్యా, వైద్య, ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. వీటితో పాటు ఉపాధి హామీ పనులను సమర్ధవంతంగా చేయించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలకు త్రాగు నీరు, సాగు నీరు సకాలంలో అందించేలా కృషి చేస్తున్నామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో నీటి వనరులను ప్రజల అవసరాలకు అనుగుణంగా అందుబాటులో ఉంచుతూ, సంపూర్ణ పారిశుధ్య పనులు నిర్వహించేలా సమగ్ర చర్యలు తీసుకున్నామన్నారు.

కౌలు రైతులకు విరివిగా రుణాలు : కలెక్టర్ వేణుగోపాలరెడ్డి

గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ కౌలు రైతులకు విరివిగా రుణాలు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, అకాల వర్షాలకు జరిగిన పంట నష్టం వివరాలు సోషల్ ఆడిట్ చేసి ప్రభుత్వానికి నివేదించామని తెలిపారు. ఆర్‌బికెల ద్వారా రైతులకు అవసరమైన విత్తనాలకు సంబంధించి వివరాలు సేకరించి ఆ మేరకు నాణ్యమైన విత్తనాలు ఆర్‌బికెల ద్వారా మాత్రమే విక్రయించేందుకు చర్యలు తీసుకుంటునట్లు చెప్పారు.

గుంటూరు ఛానల్‌లో డ్రెయినేజి నీరు : కిలారి రోశయ్య

పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మాట్లాడుతూ గుంటూరు ఛానల్ నంబూరు వద్ద వంతెన పక్కన డ్రెయినేజ్ మురుగు కలవడంతో దుర్వాసన వస్తోందని, అక్కడక్కడ తూటికాడ వలన సాగునీరు ముందుకు పోవడం లేదని, వెంటనే బాగు చేయించాలని కోరారు. సమావేశంలో మండలిలో ప్రభుత్వ చీఫ్‌విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, ప్రభుత్వ విప్ జంగా కృష్ణమూర్తి, బాపట్ల కలెక్టర్ రంజిత్‌బాష, పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్, జెడ్‌పి సిఇఒ మోహనరావు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **PODILI NAGARAJU** Varaf **PODILI DAYAKAR RAJU** S/o **GALIYYA**, resident of Door No.1-136, Narakodur Village, Chebrolu Mandal, Guntur District, A.P. That my name in my Adhar card, and my Ration Card as **PODILI NAGARAJU**, only in my SSC educational certificate my name as **PODILI DAYAKAR RAJU**. Hence I declare & inform That the **PODILI NAGARAJU** Varaf **PODILI DAYAKAR RAJU**. is the same and one person that is my self. vide affidavit Dt.23.05.2023 at Guntur.

పాము కాటుతో వ్యక్తి మృతి - మరో వ్యక్తికి అస్వస్థత

ప్రజాశక్తి - రొంపిచర్ల

పాము కాటుకు గురై వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో విప్పర్లపల్లి గ్రామంలో మంగళవారం జరిగింది. దీనికి సంబంధించి వివరములు ఇలా ఉన్నాయి. ఆ గ్రామానికి చెందిన ఎందేటి సత్యనారాయణ (37) కొద్ది రోజుల క్రితం పొలంలో కూలీ పనులు చేస్తుండగా కుడి కాలు మీద పాము కాటు వేయటం వలన అపస్మారక స్థితికి చేరుకున్నారు. వెంటనే పొలంలో ఉన్న తోటి కూలీలు అతనిని చికిత్స నిమిత్తం హాస్పిటల్‌లో చేర్చారు. హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఈ సంఘటనతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని గ్రామం అనంతవరం వెంకటేశ్వర స్వామి గుడికి దిగువన టెంట్ లో నిద్రిస్తున్న పవన్ అనే కానిస్టేబుల్ ను పాము కరిచింది.నవ రత్నాలు - పేద లందరికీ ఇళ్ళు పథకంలో భాగంగా రాజధాని గ్రామం అనంతవరం పొలాల్లో లే అవుట్ లలో జంగిల్ క్లియరెన్స్,ప్లాట్లు చదును చేయడం లాంటి పనులు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రకాశం జిల్లా నుంచి బందోబస్తు నిమిత్తం వచ్చిన పవన్ సోమవారం రాత్రి టెంట్‌లో నిద్రిస్తున్న సమయంలో పాము కాటుకు గురయ్యాడు. వెంటనే అతనిని గుంటూరు ప్రభుత్వాసుపత్రి కి తరలించారు. పవన్ ను జిల్లా ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్ పరామర్శించారు.

మొక్కజొన్న పంటను ఎక్కడ అమ్ముకోవాలి

- **జెడ్‌పి సమావేశంలో ప్రశ్నించిన సభ్యులు**
- **సాంకేతిక లోపాలను సరిచేసి కొంటామని వ్యవసాయ అధికారుల సమాధానం**

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లా పరిషత్ సమావేశంలో పలువురు జెడ్‌పిటిసిలు, ఎంపిపిలు సమస్యలను ప్రస్తావించారు. రొంపిచర్ల జెడ్‌పిటిసి నారాయణరెడ్డి మాట్లాడుతూ మొక్కజొన్న కొనుగోలులో ఎకరాకు కేవలం 14 క్వింటాళ్లను కొనుగోలు చేస్తున్నారని 35 క్వింటాళ్లవరకు దిగుబడి వచ్చిన రైతులు ఎక్కడ అమ్ముకోవాలని ప్రశ్నించారు. సాంకేతిక సమస్య వల్ల కేవలం 14 క్వింటాళ్ళు అని ఆన్‌లైన్‌లో నమోదైందని, వీటిని వెంటనే కొనుగోలు చేస్తామని పల్నాడు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళి తెలిపారు. అచ్చంపేట జెడ్‌పిటిసి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ నకిలీ విత్తనాలు సరఫరా చేసినట్టు నిర్ధారణ అయినా రైతులకు న్యాయం జరగలేదన్నారు. భట్టిప్రోలు జెడ్‌పిటిసి మాట్లాడుతూ అధిక వర్షాలక నష్టపోయిన మొక్కజొన్న రైతులకు పరిహారం అందడం లేదని ప్రస్తావించగా బాపట్ల కలెక్టర్ రంజిత్‌బాషా మాట్లాడుతూ అందరికి పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. అమరావతి ఎంపిపి హనుమంతరావు మాట్లాడుతూ మిర్చి విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తు న్నారని, వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టి స్తున్నారని తెలిపారు. అచ్చంపేట మండలంలో ముగ్గురు వ్యక్తులు చనిపోయినా వారికి వైఎస్సార్ బీమా అందలేదని జెడ్‌పిటిసి ప్రతాపరెడ్డి తెలిపారు. భట్టిప్రోలు, రెంటచింతల పిహెచ్‌సిలలో వైద్య సిబ్బంది కొరతపై సభ్యులు ప్రస్తావించారు. చెరుకుపల్లి జెడ్‌పిటిసి పావని మాట్లాడుతూ జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉందన్నారు. పాడిపశువు చనిపోతే రూ.30 వేలు ఇస్తున్నారని, దీనిని లక్షకు పెంచాలని పలువురు జెడ్‌పిటిసిలు కోరారు. నల్లపాడులోని గొర్రెల మండి రైతుల నుండి రూ.200 వసూలు చేస్తున్నారని, వారికి అనుమతులు న్నాయా? లేదా? తెలపాలని అమరావతి ఎంపిపి హనుమంతరావు కోరారు. నాడు-నేడు పనుల్లో ముందుగానే గ్రానైట్ కొనుగోలు చేశారని కానీ పనులు జరగడం లేదని పెదకాకాని ఎంపిపి చెప్పారు.

ఎటిఎంలో చోరీ యత్నం

ప్రజాశక్తి - నకరికల్లు

నకరికల్లోని అద్దంకి నార్కెట్ పల్లి రాష్ట్ర రహదారి పక్కన గల సర్వీస్ రోడ్లో ఉన్న ఇండియా వన్ ఏటీఎంను సోమవారం అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు పగలగొట్టి చోరీకి ప్రయత్నించారు. ఏటీఎం మిషన్ ముందు భాగం డోర్ మరియు స్క్రీన్, సీసీ కెమెరాలను పగలగొట్టినట్టు ఎస్సై సురేష్ తెలిపారు. సుమారు ఒంటిగంటి ప్రాంతంలో ఏటీఎం చోరీ విఫల ప్రయత్నం జరిగిందన్నారు. సంఘటన స్థలానికి పల్నాడు జిల్లా క్లూస్ టీం చేరుకొని వేలి ముద్రల వివరాలు సేకరించారు. పోత్తూరి నాగ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. సత్తెనపల్లి రూరల్ సీఐ కోటేశ్వరావు మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాలలో పోలీసులు నిఘా పటిష్టం చేసి దొంగతనాలు జరగకుండా చేస్తామన్నారు. గ్రామంలోని ముఖ్య కూడలిలో సీసీ కెమెరాలు లేకపోవడంతో చోరీ కేసులు నమోదు కావడం లేదన్నారు. గ్రామంలోని వ్యాపారస్తులు కలిసి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించుకోవాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన, హైవేల పక్కనగల దాబాలలో మద్యం విక్రయాలు జరిపిన వారిపై కేసులను నమోదు చేస్తామని సీఐ తెలిపారు.

ఇసుక తవ్వకాలపై జనసేన ఫిర్యాదు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

గత వారం రోజులుగా ఎంటిఎంసి పరిధిలోని గుండిమెడలోని ఇసుక క్వారీలో గడువు ముగిసిన తర్వాత కూడా జెపి సంస్థ అక్రమంగా క్వారీ నిర్వహించడంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం తాడేపల్లి రూరల్ పోలీస్ స్టేషన్లో జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు, మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు ఫిర్యాదు చేశారు. అనంతరం చిల్లపల్లి శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ..వారం రోజుల క్రితం గుండిమేడ ఇసుక క్వారీ లో జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకాలు వెంటనే ఆపాలని డీఎస్పీ కి వినతి పత్రం ఇవ్వగా వారు మూడు రోజుల్లో విచారణ జరిపి నివేదిక అందజేస్తానని తెలిపారు అని అన్నారు. కానీ ఇప్పటికీ వారం రోజులైనా ఎలాంటి సమాచారం ఇవ్వలేదని, పైగా ఇసుక తవ్వకాలు ఆపకుండా వారికి కాపలాగా పోలీసులు ఉంటూ, ఇసుక తవ్వకాలు అడ్డుకున్న జనసేన నాయకులను మూడు రోజుల క్రితం అరెస్టులు చేశారని అన్నారు. రాష్ట్రంలో పోలీసులు వైసీపీ కార్యకర్తల్లాగా, దొంగలకు కాపలాగా ఉంటూ ప్రజల సమస్యలను మాత్రం పట్టించుకోవటం లేదని విమర్శించారు. గుండిమెడలో జరుగుతున్న అక్రమ ఇసుక క్వారీ గురించి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. ఇప్పటికైనా పోలీసు వారు వెంటనే విచారణ జరిపి అక్రమ ఇసుక తవ్వకాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

పేదలకు రెండు సెంట్లు స్థలం ఇవ్వాలి : టిడిపి

ప్రజాశక్తి - మంగళగిరి

సీఎం జగన్, మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామ కృష్ణారెడ్డి సెంటు స్థలం పేరుతో పేదలను మోసం చేస్తున్నారని టిడిపి గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు మంగళవారం రాత్రి మంగళగిరి నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో అన్నారు. మంగళగిరి నియోజకవర్గం లో రానున్న ఎన్నికల్లో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గెలిస్తే నియోజకవర్గం లో పేదలకు రెండు సెంట్లు స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించి ఇస్తారని లోకేష్ తరపున ఆయన వాగ్దానం చేశారు. నాలుగు సంవత్సరాలు కష్టపడి 1883 టిడిపి హయాంలో మంగళగిరిలో ఇల్లు నిర్మిస్తే, మౌలిక సదుపాయాలు కల్పించడానికి నాలుగు సంవత్సరాలు వైసీపీ ప్రభుత్వాన్ని పట్టిందని విమర్శించారు. పేదలకు కనీసం రెండు సెంట్లు స్థలమైన ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, తాడేపల్లి మంగళగిరి పట్టణాల అధ్యక్షులు వి వెంకట్రావు, దామర్ల రాజు, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి జానకి దేవి తదితరులు పాల్గొన్నారు.

పంటనష్టం వివరాలపై సమీక్ష

ప్రజాశక్తి - నకరికల్లు

స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో గ్రామ రెవెన్యూ అధికారులతో తాసిల్దార్ సురేష్ మంగళవారం సమీక్ష నిర్వహించారు. అకాల వర్షాలకు రబీ సీజన్లో సాగు చేసిన పంటల నష్టపోయిన రైతుల వివరాలను గ్రామ సచివాలయాలను జాబితా ప్రదర్శించాలన్నారు. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి కౌలు రైతులను గుర్తించి సిసిఆర్‌సి కార్డులను మంజూరు చేయాలన్నారు. ఎలక్షన్ క్లైమ్ దరఖాస్తులను విచారణ జరిపి వాటిని పరిష్కరించాలని, మ్యుటేషన్ దరఖాస్తులను నిర్ణీత కాలవ్యవధిలో రెవిన్యూ విచారణ జరిపి నివేదికలు అందజేయాలని తాసిల్దార్ సురేష్ తెలిపారు. ఈ సమావేశంలో గ్రామ రెవెన్యూ అధికారులు కార్యాల సిబ్బంది పాల్గొన్నారు.

వేలం ప్రకటన

మహారాజశ్రీ బాపట్ల సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో

O.S. 482/2006 EP 40/2018

Between

M.Venkateswarlu, S/o M.Rama chandram, R/o H.No. 10-111/1, Vinayaka Nagar, Bala Nagar, Hyderabad ... DHR

And

Ch.Ranga Rao, S/o Ch.Subba Rao, R/o Block No.16, Plat No.10, Mayuri Nagar, Miyapur, Hyderabad ... JDR

యీ నెంబరు అమలు బాకీ క్రింద జెడిఆర్ తాలూకు షెడ్యూలు దాఖలా స్థిరాస్థిని ది. 14-6-2023వ తేదీన ఉదయం 10-30 గం.ల నుండి సాయంత్రం 5 గం.ల లోపు పై కోర్టువారిచే బహిరంగంగా వేలం జరుపబడును. కావల్సిన వారు బాపట్ల సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో జరుపు వేలములో పాల్గొన వచ్చునని తెలియపర్చుటమైనది.

షెడ్యూలు

ఎ-షెడ్యూల్ :

Item No.1 : Guntur District, Narasarao pet Regn. District, Chilakaluripet Su Dist - Uppalapadu Village, Pedanandipadu Mandal, D.No. 334/6 An extent of Ac.1-50 Cents of H.C 0.008 land bounded by
East : P.Balasurya Prabhakara Rao
South : P. Venkateswarlu
West : P.Venkateswarlu etc.
North : P.Venkateswarlu
Out of which J.Dr's undivided 1/3 share
DHR Value : Rs.50,000/-
Amin Value : Rs.2,50,000/-

Item No.2 : Guntur District, Narasarao pet Regn. District, Chilakaluripet Su Dist - Uppalapadu Village, Pedanandipadu Mandal, D.No. 344/1, 345/1 An extent of Ac. 1-00 Cents of land bounded by
East : P.Rajaiah,
South : Ch.Venkateswarlu
West : G.Ankamma,
North : Ch.Venkateswarlu
Out of which J.Dr's undivided 1/3 share
DHR Value : Rs.50,000/-
Amin Value : Rs.1,20,000/-

Item No.3 : Guntur District, Narasarao pet Regn. District, Chilakaluripet Su Dist - Uppalapadu Village, Pedanandipadu Mandal, D.No. 320/2 An extent of Ac. 1-98 Cents of land bounded by
East : P. Venkateswarlu
South : P.SubbaRao
West : Ch. Venkateswarlu
North : T.Nageswara Rao
Out of which J.Dr's undivided 1/3 share
DHR Value : Rs.50,000/-
Amin Value : Rs.3,00,000/-

బి-షెడ్యూల్ :

Item No.1 : Guntur District, Narasarao pet Regn. District, Chilakaluripet Su Dist - Palaparru Village, Pedanandipadu Mandal, D.No. 258 An extent of Ac.2-04 Cents of land bounded by
East : Ch.Subba Rao
South : D.Sambaiah
West : N.Lakshmamma
North : P.Peda Nagaiah
Out of which J.Dr's undivided 1/3 share
DHR Value : Rs.50,000/-
Amin Value : Rs.3,00,000/-

Item No.2 : Guntur District, Narasarao pet Regn. District, Chilakaluripet Su Dist - Palaparru Village, Pedanandipadu Mandal, D.No. 258 An extent of Ac.1-50 Cents of land bounded by
East : Land of P.Anjaneyulu etc.
South : P.Land of Tokala Venkatappaiah
West : Property of Ch.Raja Rao
North : Podili Ramaiah etc.
Out of which J.Dr's undivided 1/3 share
DHR Value : Rs.50,000/-
Amin Value : Rs.2,50,000/-

గమనిక : ఇ.సి. దాఖలా షెడ్యూలు దాఖలా స్థిరాస్తిపై ఎటువంటి అన్యాక్రాంతములు కావు.
వేలం తేది: 14-6-2023
ఫరదర్ హియరింగ్ : 21-6-2023

ఇట్లు
రామినేని వెంకటేశ్వర్లు, బి.కాం., బి.ఎల్.,
అడ్వకేటు, బాపట్ల
సెల్ : 9985304129.

IN THE COURT OF THE VI ADDL. DISTRICT JUDGE, KRISHNA, MACHILIPATNAM.
I.A. 14/2023 in OS. 88/2015

Between :
Siddhabathula Venkata Adi Lakshmi (died) & Puvvula Kalpana Rai & Others ... Petitioners / Plaintiffs
And
Maddila Vinodhabala (Died) & others .... Respondents / Respondents

R3 : Mokarla Rukmini W/o. Venkateswara Rao, D.No. 8-19-1/17, Arundati Nagar, 1st Line, Beside Street of Maruthi Show Room, Guntur.

పై నెంబరు I.A. 14/2023 in OS 88/2015లో రెస్పాండెంట్ 3 కు నోటీసు అమలు నిమిత్తం ది. 15-06-2023న వాయిదా అయివున్నది. కావున సదరు వాయిదారోజున ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ హాజరయి పై నెంబరున ఎట్టి ఆక్షేపణలు వున్నా తెలుపుకొనగలరు. లేనియెడల తదుపరి గ్రంథములు జరిపించబడునని యిందు మూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది: 15-06-2023

ఇట్లు.
పేర్ని సురేష్‌బాబు,
అడ్వకేట్,
మచిలీపట్నం.
మచిలీపట్నం
తేది:22-05-2023 ఫోన్ : 9346422969

IN THE COURT OF THE VI ADDL. DISTRICT JUDGE, KRISHNA, MACHILIPATNAM.
I.A. 15/2023 in OS. 88/2015

Between :
Siddhabathula Venkata Adi Lakshmi (died) & Puvvula Kalpana Rai & Others ... Petitioners / Plaintiffs
And
Maddila Vinodhabala (Died) & others .... Respondents / Respondents

R3 : Mokarla Rukmini W/o. Venkateswara Rao, D.No. 8-19-1/17, Arundati Nagar, 1st Line, Beside Street of Maruthi Show Room, Guntur.

పై నెంబరు I.A. 15/2023 in OS 88/2015లో రెస్పాండెంట్ 3 కు నోటీసు అమలు నిమిత్తం ది. 15-06-2023న వాయిదా అయివున్నది. కావున సదరు వాయిదారోజున ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ హాజరయి పై నెంబరున ఎట్టి ఆక్షేపణలు వున్నా తెలుపుకొనగలరు. లేనియెడల తదుపరి గ్రంథములు జరిపించబడునని యిందు మూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది: 15-06-2023

ఇట్లు.
పేర్ని సురేష్‌బాబు,
అడ్వకేట్,
మచిలీపట్నం.
మచిలీపట్నం
తేది:22-05-2023 ఫోన్ : 9346422969

IN THE COURT OF THE VI ADDL. DISTRICT JUDGE, KRISHNA, MACHILIPATNAM.
I.A. 16/2023 in OS. 88/2015

Between :
Siddhabathula Venkata Adi Lakshmi (died) & Puvvula Kalpana Rai & Others ... Petitioners / Plaintiffs
And
Maddila Vinodhabala (Died) & others .... Respondents / Respondents

R3 : Mokarla Rukmini W/o. Venkateswara Rao, D.No. 8-19-1/17, Arundati Nagar, 1st Line, Beside Street of Maruthi Show Room, Guntur.

పై నెంబరు I.A. 16/2023 in OS 88/2015లో రెస్పాండెంట్ 3 కు నోటీసు అమలు నిమిత్తం ది. 15-06-2023న వాయిదా అయివున్నది. కావున సదరు వాయిదా రోజున ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ హాజరయి పై నెంబరున ఎట్టి ఆక్షేపణలు వున్నా తెలుపుకొనగలరు. లేనియెడల తదుపరి గ్రంథములు జరిపించబడునని యిందు మూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది: 15-06-2023

ఇట్లు.
పేర్ని సురేష్‌బాబు,
అడ్వకేట్,
మచిలీపట్నం.
మచిలీపట్నం
తేది:22-05-2023 ఫోన్ : 9346422969

ఈసారైనా గుర్తింపు కార్డు దక్కేనా..?

- సిసిఆర్‌సి కార్డుల కోసం కౌలురైతు నిరీక్షణ
- మండలంలో 2 వేల కార్డుల జారీ లక్ష్యం
- 10 వేల మంది ఉంటారని అంచనా

ప్రజాశక్తి - పెదకూరపాడు

వ్యవసాయంలో అన్ని ఆటుపోట్లనూ తట్టుకుంటూనే సాగు చేస్తున్న కౌలురైతులు చివరికి నష్టాలనే మూటగట్టుకుంటున్నారు. ప్రభుత్వం ఆర్భాటంగా చెబుతున్న రైతు భరోసా, రాయితీ విత్తనాలు, సబ్సిడీలు ఏమీ దక్కడం లేదు. రానున్న ఖరీఫ్‌కు రైతులను సమాయత్తం చేసేందుకు వ్యవసాయ శాఖ ప్రత్యేక కార్యక్రమం ఇటీవలే చేపట్టింది. గ్రామాల్లో రైతులతో సమావేశాలు నిర్వహిస్తూ రైతుల కోసం అమలు చేస్తున్న పథకాలను వివరిస్తున్నారు. కౌలురైతులు గుర్తింపు కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని చెబుతున్నారు. అయితే కౌలురైతులందరికీ గుర్తింపు, పథకాల వర్తింపుపైమాత్రం నికరమైన సమాధానం అధికారు వద్దా కరువైంది.

పల్నాడు జిల్లాలో 9,37,601 ఎకరాలు సాగు భూమి ఉండగా 4,04,599 వ్యవసాయ కుటుంబాలున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. జిల్లా వ్యాప్తంగా 421 రైతు భరోసా కేంద్రాలుండగా ఈ ఏడాది 55 వేల మంది కౌలురైతులకు గుర్తింపు (సిసిఆర్‌సి) కార్డులు ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయించారు. పెదకూరపాడు మండలం వరకు 29,033 ఎకరాల సాగు భూమి ఉండగా 15,737 వ్యవసాయ కుటుంబాలున్నాయి. 14 రైతు భరోసా కేంద్రాలు ఉండగా ఈ ఏడాది మండలంలో 2 వేల గుర్తింపు కార్డుల జారీని లక్ష్యంగా నిర్ణయించారు. అయితే మండలంలో దాదాపు 10 వేల వరకూ కౌలురైతులు

ఉంటారనేది అంచనా. సాగులో 70 శాతం వరకూ కౌలురైతులే సాగు చేస్తుండగా వీరిలో ఎక్కువ మంది సామాజికంగా అణగారిన తరగతులకు చెందిన వారు, ఆర్థికంగా పేదలు. తమకున్న ఎకరం, అరెకరానికి తోడు మరికొంత పొలాన్ని కౌలుకు సాగు చేస్తున్న చిన్నసన్నకారు రైతులే.

వ్యవసాయంలో కీలకపాత్ర పోషిస్తున్న కౌలురైతులను ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. గుర్తింపు కార్డుల జారీ లక్ష్యమే అందుకు ఉదాహరణగా చెప్పొచ్చు. గత ప్రభుత్వం 3-5 వేల మందికి కార్డులు మంజూరు లక్ష్యంగా పెట్టుకోగా దాన్ని క్రమంగా తగ్గిస్తూ వచ్చారు. గతేడాది 1600 మందికే గుర్తింపు కార్డులు మంజూరు చేశారు. ఇది వాస్తవంగా ఉన్న కౌలురైతుల సంఖ్యతో ఏ మాత్రమూ పొందన లేనిదని కౌలురైతులు, సంఘాల నాయకులు చెబుతున్నారు. అందరికీ కార్డులివ్వాలనే చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వం ప్రస్తుతం నిర్వహిస్తున్న 'సాగుకు సమాయత్తం' సభల ద్వారానే గ్రామాల్లోని కౌల్దార్లందర్నీ గుర్తించాలని, ఇందుకుగాను వాలంటీర్లు, రెవెన్యూ సిబ్బందితో సర్వే నిర్వహించాలని కోరుతున్నారు.

కౌల్దార్లందరికీ కార్డులివ్వాలి

టి.హనుమంతరావు, కౌలురైతు సంఘం జిల్లా నాయకులు.

భూ యజమానితో సంబంధం లేకుండా కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులివ్వాలి. కౌలురైతులకు చాలా మేలు చేస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం నామమాత్రంగానే రైతు భరోసాను వర్తింపజేస్తున్నారు. అందరికీ న్యాయం జరగడం లేదు. సాగులో 60-70 శాతం భూమిని కౌల్దార్లే సాగు చేస్తున్నా ప్రభుత్వం విధించిన నిబంధనలు, కౌలురైతు చట్టం చేసిన మార్పుల వల్ల 10-20 శాతానికి మించి గుర్తింపు కార్డులు రావడం లేదు. ఈ-క్రాప్ బుకింగ్, రునాలు, ఇన్‌పుట్ సబ్సిడీ తదితరాల్లో కౌలుదార్లు తీవ్రంగా నష్టపోతున్నారు. కార్డు జారీలో నిబంధనలు మార్పు చేసి అందరికీ న్యాయం చేయాలి.

దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ కార్డులు

క్షమారాణి, తహశీల్దార్

కౌలురైతు గుర్తింపు కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన కౌలురైతులందరికీ వాటినిజారీ చేస్తాం. రైతు భరోసా కేంద్రం ద్వారా లేదా వీఆర్వోల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. మీ-సేవ కేంద్రాల ద్వారా నేరుగా దరఖాస్తు చేసుకున్నా కార్డులిస్తాం. మండలంలో 2 వేల కార్డుల జారీ లక్ష్యాన్ని జిల్లా అధికారులు నిర్ణయించారు. కౌల్దార్లు దరఖాస్తు చేసుకోవాలి.

దీక్ష శిబిరంలో ఉద్యోగులు, నాయకులు

ప్రభుత్వ ఉద్యోగుల దీక్ష

ప్రజాశక్తి - చిలకలూరిపేట

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు ఎస్.రామిరెడ్డి మాట్లాడుతూ సిపిఎస్‌ను రద్దు చేసి ఒపిఎస్‌ను పునరుద్ధరించాలని, ప్రతినెలా ఒకటో తేదీన జీతాలివ్వాలనే తదితర 9 డిమాండ్లపై ధర్నా చేపట్టినట్లు తెలిపారు. రోజుకొక తాలూకా చొప్పున ప్రతి తాటూకా కేంద్రంలో దీక్షలు, ధర్నాలు చేస్తామని చెప్పారు. జూన్ 8న కలెక్టర్లకు, డివిజన్ అధికారులకు వినతి పత్రాలిస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కె.ఆర్.సూర్యనారాయణ, చిలకలూరిపేట తాలూకా ప్రతినిధులు పాల్గొన్నారు.

దుకాణంలో తనిఖీ చేస్తున్న ఎడిఎ రవిబాబు

విత్తనాలను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు : ఎడిఎ

ప్రజాశక్తి - వినుకొండ

విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఎడిఎ బి.రవిబాబు హెచ్చరించారు. మంగళవారం పట్టణంలోని పలు విత్తనాల దుకాణాల్లో తనిఖీలు చేశారు. రాబోయే ఖరీఫ్ సీజన్లో రైతులు పత్తి, మిర్చి, కంది తదితర విత్తనాలను లైసెన్సు పొందిన డీలర్ల వద్దే కొనుగోలు చేయాలని రైతులకు సూచించారు. ఎంఆర్‌పికి మించి ధరలు వసూలు చేస్తే లైసెన్స్ రద్దు చేస్తామన్నారు. విత్తనాలు అమ్మేటప్పుడు ఆయా విత్తన కంపెనీ పేరు, లాట్, బ్యాచ్ నంబర్, అమ్మిన ధరను బిల్లు పైన రాసి రైతు సంతకం చేయించి బిల్లు రైతుకు ఇవ్వాలని సూచించారు.

సివిల్ జడ్జిగా ఎంపికైన హరీష్‌బాబుకు సత్కారం

ప్రజాశక్తి - నరసరావుపేట

తెలంగాణలో జూనియర్ సివిల్ జడ్జిగా నియమితులైన నరసరావుపేట వాసి కొమ్మవరపు వెంకట సాయి హరీష్‌బాబును నరసరావుపేట ఎంపిడిఒ ఉసర్తి శ్రీనివాసరావు మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సత్కరించారు. చిన్న వయసులో జడ్జిగా నియమితులైన హరీష్‌బాబు న్యాయ వ్యవస్థలో ఉన్నత పదవులు అధిరోహించాలని, తల్లిదండ్రులకు, పుట్టి పెరిగిన ప్రాంతానికి పేరు ప్రఖ్యాతులు తేవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది శ్యాంప్రసాద్, విజయ్ చంద్రదాసు, సూరిబాబు పాల్గొన్నారు.

వస్తూవస్తూ.. సచివాలయాల్లోకి జెసి

సాతులూరులో తనిఖీలు - డ్రెస్‌కోడ్ పాటించకపోవడం, రిజిస్టర్‌లో సంతకాలు లేకపోవడంపై మందలింపు

ప్రజాశక్తి - నాదెండ్ల

మండలంలోని సాతులూరు సచివాలయ ఉద్యోగులు మరింత భాద్యతగా పని చేయాలని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అన్నారు. మగళవారం గుంటూరులో జెడ్‌పి సమావేశానికి వెళ్తూ మార్గం మధ్యలో నాదెండ్ల మండలం సాతులూరు గ్రామ పరిధిలోని రెండు సచివాలయాలను జెసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది పూర్తి స్థాయిలో లేకపోవడంతో మూమెంట్ రిజిస్టర్‌ను పరిశీలించారు. ఉన్న సిబ్బంది డ్రెస్ కోడ్ పాటించకపోవడంపైనా మందలించారు. మూమెంట్ రిజిస్టర్‌లో వివరాలు నమోదు చేయకుండా ఎక్కడికి వెళ్లారని ప్రశ్నించారు. నిబంధనలు మీరితే చర్యలు

రికార్డులను పరిశీలిస్తున్న జెసి

తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల నుంచి వస్తున్నా సమస్యలను ఎలా పరిస్కరిస్తున్నారని ప్రశ్నించిన అనంతరం రికార్డులనూ పరిశీలించారు.

అంగన్వాడీ కేంద్రాలకు సైకిళ్లు అందజేత

ప్రజాశక్తి - కారెంపూడి

అంగన్వాడి కేంద్రాల్లో వ్యాయమ సైకిళ్లను అందించడంలో భాగంగా స్థానిక వినుకొండ రోడ్డులోని అంగనవాడి కేంద్రంలో తహసీల్దార్ జి.శ్రీనివాస్ యాదవ్ మంగళవారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో వయసుకు తగ్గ ఎత్తులేని పిల్లలు ప్రతిరోజూ క్రమం తప్పకుండ యాక్టీవిటీలు చేయించాలానే ఉద్దేశంతో వీటిని అందించినట్లు చెప్పారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల్లో భాగంగా వయసుకు తగ్గ ఎత్తు లేని పిల్లలు అధికంగా ఉన్న అంగనవాడి కేంద్రాలకు ఈ సైకిళ్లను అందిస్తున్నట్లు చెప్పారు. టీచర్లు ప్రతిరోజూ క్రమం తప్పకుండా చిన్నారులతో వ్యాయామం చేయించాలని, దీనిపై

ప్రతినెలా నివేదికివ్వాలని సూచించారు. ఈ సందర్భంగా అంగనవాడి కేంద్రాల్లో స్టాక్‌ను అయన పరిశీలించారు అనంతరం బాలామృతం, కోడిగుడ్లు, పాలు లబ్ధిదారులకు పంపిణి చేశారు. కార్యక్రమంలో గురజాల సిడిపిఒ షేక్.రుక్సానా సుల్తానా బేగం, సూపర్‌వైజర్ అనంతలక్ష్మి, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

చట్టాలపై డీలర్లకు అవగాహన

ప్రజాశక్తి - బెల్లంకొండ

విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల డీలర్లకు విత్తన చట్టం-1966, విత్తన రూల్స్ 1968, ఎరువుల నియంత్రణ చట్టం-1985, పురుగు మందుల చట్టం-1968 తదితరాలపై అవగాహన సదస్సును మంగళవారం నిర్వహించారు. మండల కేంద్రమైన బెల్లంకొండలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సదస్సుకు మండల వ్యవసాయాధికారి డి.కృష్ణయ్య అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన క్రోసూరు సహాయ వ్యవసాయ సంచాలకులు వి.హనుమంతరావు మాట్లాడారు. రైతులకు స్థానిక పరిస్థితులకు అనువైన, నాణ్యమైన విత్తనాలు అమ్మాలని చెప్పారు. విత్తన కొనుగోలు బిల్లు విధిగా రైతులకు ఇవ్వాలని, బిల్లులో పంట, రకము, లాట్ నెంబర్, తేది, రైతు మరియు డీలరు సంతకాలు ఉండాలని చెప్పారు. పురుగు మందుల చట్టం 1968 ప్రకారం అధీకృత పంపిణీ దారులనుండి కొనుగోలు చేయాలని, సోర్స్ సర్టిఫికెట్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని స్పష్టం చేవారు. పంపిణీ దారుని నుండి ఫారం ఓ పొంది లైసెన్స్‌లో పొందుపర్చాలన్నారు. నిల్వలపై రికార్డులను తప్పనిసరిగా నిర్వహించాలని, ధరల పట్టిక ఏర్పాటు చేయాలని చెప్పారు. భూమిలో సరైన పదును ఉన్నపుడు విత్తిన మొక్కల సాంద్రత సరిపడా ఉండి ఆశించిన దిగుబడులు పొందవచ్చని రైతులకు సూచించారు.

సదస్సులో మాట్లాడుతున్న వ్యవసాయ అధికారులు

ఎర్రజెండా ముద్దుబిడ్డ సాంబశివరావుకు అశ్రునివాళి

- అంతిమయాత్రలో భారీగా హాజరైన సిపిఎం శ్రేణులు
- ఎర్రజెండాలు, విప్లవ జోహార్లతో ఎరుపెక్కిన తుమ్మపూడి

నివాళులర్పిస్తున్న వి శ్రీనివాసరావు, సిహెచ్‌బాబురావు, వైవి, పాశం రామారావు, జయరాం, ఎం రవితదితరులు

అంతిమ యాత్రలో పాల్గొన్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు తదితరులు

ప్రజాశక్తి-తెనాలి, దుగ్గిరాల

అరుణ పతాకం రెపరెపలాడింది. తుమ్మపూడి ఎర్రసంద్రమైంది. ప్రజాఉద్యమ నాయకులు, ఎర్రజండా ముద్దుబిడ్డ వల్లభనేని సాంబశివరావు కడసారి చూపుకోసం పెద్దఎత్తున సిపిఎం నాయకులు, పార్టీ అనుబంధ సంఘాల నేతలు తుమ్మపూడికి తరలివచ్చారు. గుండెపోటుతో సోమవారం మృతి చెందిన సిపిఎం నాయకులు వల్లభనేని సాంబశివరావు అంత్యక్రియలను కుటుంబ సభ్యులు మంగళవారం నిర్వహించారు. అంత్యక్రియిల్లో పాల్గొనేందుకు వచ్చిన జనసందోహంతో గ్రామం ఎరుపెక్కింది. శోకతప్త హృదయాలతో కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు, ప్రజలు ఆయనకు అంతిమ వీడ్కోలు పలికారు. ప్రత్యేకంగా అంలకరించిన వాహనంలో సాంబశివరావు మృతదేహాన్ని ఉంచారు. తొలుత సాంశివరావు కుమారుడు సురేష్, కుటుంబ సభ్యులతో పాటు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి పాశం రామారావు పాడెను మోస్తూ ప్రత్యేక వాహనంపైకి చేర్చారు. గ్రామ ప్రధాన రోడ్డులో సాంబశివరావు మృతదేహాన్ని ఊరేగించారు. ప్రజానాట్యమండలి కళాకారులు అనిల్, నటరాజ్ బృందం ప్రత్యేకంగా ఆలపించిన గేయాలు, డప్పు వాయిద్యాల నడుమ సాంబశివరావు అంతిమయాత్ర సాగింది. తుమ్మపూడి స్మశాన వాటిక వరకూ నిర్వహించిన అంతిమయాత్రలో పార్టీ నాయకులు, బంధువులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి జెట్టిబాలరాజు అధ్యక్షతన నిర్వహించిన సంతాప సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, కార్యదర్శివర్గసభ్యులు సిహెచ్ బాబురావు, జిల్లా కార్యదర్శి పాశం రామారావు ప్రసంగించారు. బలమైన ప్రజాపునాది కలిగిన తుమ్మపూడి గ్రామంలో పార్టీకి అంకితభావంతో సాంబశివరావు పనిచేశారన్నారు. ఆయన పార్టీలోకి వచ్చిన తొలినాళ్ళలో అంటే 1969లో చిలువూరులో రాజకీయ పాఠశాల జరిగిందని, రాష్ట్ర నాయకత్వం అంతా పాల్గొన్న సందర్భంగా సాంబశివరావు వలంటీర్‌గా పనిచేశారన్నారు. అదే సమయంలో వామపక్ష భావజాలంతో ఉన్న సాంబశివరావు సోదరుడు రంగరావు ప్రభావం కూడా ఆయనపై పనిచేసిందన్నారు. ఈ నేపధ్యంలో 1973లో గ్రామ పార్టీ శాఖ ఆవిర్భవించిందని, పార్టీ బాధ్యతల్లో కీలకంగా ఆయన పనిచేశారన్నారు. అలాగే తెనాలి తాలూకా డివైఎఫ్ఐ 1973లో ఏర్పడినప్పుడు, ప్రధాన బాధ్యునిగా ఎన్నికయ్యారని, తెనాలి డివిజన్ పార్టీకి కార్యదర్శిగా కూడా ఆరేళ్ళ పనిచేశారన్నారు. దుగ్గిరాల మండలం మంగళగిరి నియోజకవర్గంలో చేరిన తరువాత వరుసగా నాలుగు దఫాలుగా మండల కార్యదర్శిగా ఎన్నికయ్యారని, దాదాపు అన్ని గ్రామల్లో సాంబశివరావు తెలియని వ్యక్తిలేరన్నారు. రైతుసంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, కౌలు రైతు సంఘ ఉద్యమాల్లో సుదీర్ఘ కాలం సాంబశివరావు పనిచేశారని, పార్టీ పిలుపునిచ్చిన ఏ కార్యక్రమాన్నైనా విజయవంతం చేసిన గొప్ప వ్యక్తని కొనియాడారు. గ్రామంలో అనేక మందిని పార్టీ సభ్యులుగా, నాయకులుగా రూపొందించటంలో సాంబశివరావు కీలంకంగా పనిచేశారన్నారు. ప్రజాశక్తి పత్రికలో కొంతకాలం దుగ్గిరాల, తెనాలి కేంద్రాల్లో విలేకరిగానూ పనిచేశారని తెలిపారు. ముందుగా వల్లభనేని సాంబశివరావు భౌతికకాయానికి రాష్ట్ర, జిల్లా నాయకులు నివాళులర్పించారు. అంతిమయాత్రలో పాల్గొన్నారు. సిపిఎం రాష్ట కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర నేత పి మధు, రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు వై వెంకటేశ్వరరావు, సిహెచ్ బాబురావు, డి రమాదేవి, బి తులసిదాసు, సుబ్బరావమ్మ, పార్టీ రాష్ట్ర నాయకులు కె ధనలక్ష్మి, ఉమామహేశ్వరరావు, వై అచ్యుతరావు, పిన్నమనేని మురళికృష్ణ, జయరావు, హరికిషోర్, దడాల సుబ్బారావు, జిల్లా కార్యదర్శి పాశం రామారావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్ భావన్నారాయణ, ఎం.రవి, ఈమని అప్పారావు, ఎస్ఎస్ చెంగయ్య, జెవివి నాయకులు డాక్టర్ భీమవరపు సాంబిరెడ్డి, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకరరెడ్డి, జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకర్, ఉపాధ్యక్షులు ములకా శివసాంబిరెడ్డి, నాయకులు కాట్రగడ్డ శివరామకృష్ణయ్య, పకీరయ్య, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగమల్లేశ్వరరావు, దుగ్గిరాల మండల నాయకులు ఎన్ యోగేశ్వరరావు, వై బ్రహ్మేశ్వరరావు, ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు డి.శ్రీనివాసకుమారి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎల్.అరుణ, కె. పద్మ, చేనేత సంఘం రాష్ట్ర కార్యదర్శి పి.బాలకృష్ణ, కేవిపిఎస్ జిల్లా కార్యదర్శి కృష్ణమోహన్, సిఐటియూ నాయకులు జెవి రాఘవులు, తెనాలి, మంగళగిరి పట్టణ కార్యదర్శి కె.బాబుప్రసాద్, కమలాకర్, తాడేపల్లి రూరల్ కార్యదర్శి డి వెంకటరెడ్డి, ప్రజాసంఘాల నాయకులు బొనిగల అగస్టీన్, గయాను ద్దొలా, షేక్ హుస్సేన్‌వలి, కె.రవికుమార్, ముద్దన సాంబశివరావు, ఎన్.రాజ్యలక్ష్మి, జి.వెంకట్రావ్, దుగ్గిరాల గ్రామ సర్పంచ్ షేక్ అమీజున్, తుమ్మపూడి మాజీ సర్పంచ్ నర్రా శ్రీనివాసరావు, వైసిపి నాయకులు ఎ మారుతీవరప్రసాద్, వీరయ్య, సిపిఐ నాయకులు చిన తిరుపతయ్య, కె.కాశయ్య, న్యాయవాది యేమినేని స్టాలిన్, ఎన్.యోగేశ్వరరావు, కె.కోటయ్య, మార్క్సిస్టు సంపాదకులు ఎ.కోటిరెడ్డి, సిపిఐ ఎంఎల్ నాయకులు లిబరేషన్ పార్టీ నాయకులు భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న డి రమాదేవి, ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, పి మధు, పాశం రామారావు, పిన్నమనేని మురళికృష్ణ తదితరులు

నివాళులర్పిస్తున్న, దడాల సుబ్బారావు, జొన్నా శివశంకర్, ఉమామహేశ్వరరావు, ఎ కోటిరెడ్డి,శివరామ కృష్ణయ్య తదితరులు

కుటుంబ సభ్యుల అశ్రునివాళి

బి తులసీదాసు, వై అచ్యుతరావు,వి సురేష్ నివాళి

నివాళులర్పిస్తున్న డాక్టర్ సాంబిరెడ్డి, బూరుగ వెంకటేశ్వరరావు, వేముల దుర్గారావు, సుబ్బారెడ్డి, నాధన్ తదితరులు

శరత్ బాబు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దిలీప్ రాజా తదితరులు

నటుడు శరత్ బాబుకు మా ఏపి నివాళి

ప్రజాశక్తి తెనాలి : సినీ నటుడు శరత్ బాబు మృతికి మూవీ ఆర్ట్స్ అసోసియేషన్ నివాళులర్పించింది. మా ఏపీ అసోసియేషన్ కార్యాలయంలో మంగళవారం వ్యవస్థాపకుడు దిలీప్ రాజా అధ్యక్షతన శరత్ బాబు సంతాప సభ నిర్వహించారు. సభకు కపిల సుబ్బారావు అధ్యక్షత వహించారు.ముందుగా శరత్ బాబు చిత్రపటానికి ఎపి మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ సభ్యులు నివాళులు అర్పించారు. సభలో దిలీప్ రాజా మాట్లాడుతూ బాలచందర్ స్కూల్ నుండి వచ్చిన నటుల్లో శరత్ బాబు కూడా ఒకరని తెలిపారు. మంచి క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా పేరొందిన శరత్ బాబు ఎన్నో చిత్రాలలో నటించారని, అలాగే పలు టీవీ సీరియల్స్ లోనూ ఆయన నటనకు ప్రేక్షకులు జేజేలు పలికారన్నారు. తాను చిత్రీకరించిన 'మన్నెంలో మొనగాడు ' టెలీ ఫిలింలో తన స్వీయ దర్శకత్వంలో శరత్ బాబు నటించారని పేర్కొన్నారు.శరత్ బాబు మతికి మా ఏపి తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నట్లు ప్రకటించారు. సమావేశంలో అమీర్ ఖాన్, ఆలియా, అరుణ కుమారి, శ్రీను నాయక్, రమణయ్య, చిన రాయుడు, గ్రీష్మ శ్రీ, తహసీన్ పాల్గొన్నారు.

వెంకటేశ్వర్లు ను జ్ఞాపికతో సత్కరిస్తున్న ఎన్టీఆర్ ఉత్సవ కమిటీ సభ్యులు

రచయిత వెంకటేశ్వర్లుకు ఎన్టీఆర్ సత్కారం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, సినీ మాటల రచయిత బుర్రా సాయి మాధవ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ శకపురుషుని శతజయంతి ఉత్సవాల్లో భాగంగా స్థానిక పెమ్మసాని థియేటర్లో మంగళవారం ఎన్టీఆర్ నటించిన పాండవ వనవాసం చిత్రం ఉచితంగా ప్రదర్శించారు. శతాబ్ది ఉత్సవాల్లో రోజుకొక కళాకారులను సత్కరించే కార్యక్రమంలో భాగంగా ప్రముఖ సాంఘిక నాటక భజన కారుడు రచయిత సినీ కళాకారుడు తెనాలి చందు వెంకటేశ్వర్లు ను నాయకులు కే సాంబశివుడు, సుంకర శ్రీనివాసరావు, బి మోహనరావు, జాలాది రాంబాబు, దాసరి నరసయ్య, వరికూటి సోమయ్య తదితరులు ఎన్టీఆర్ జ్ఞాపికను అందించి సత్కరించారు. కార్యక్రమంలో థియేటర్ కమిటీ సభ్యులు పెమ్మసాని పోతురాజు, డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, ఎన్టీఆర్ జగన్, ముప్పానేని రాఘవరావు, గుమ్మడి ప్రసాద్, ముళ్ళపూడి వెంకట్, వెలగా సుభాష్ చంద్రబోస్, మల్లికార్జునరావు, ధర్మారావు నల్లూరి శ్రీనివాసరావు, సోమవారపు సాంబశివరావు పాల్గొన్నారు.

ఆశాలు పోరాటానికి సిద్ధం కావాలి

ప్రజాశక్తి-గుంటూరు

సమస్యల పరిష్కారానికి ఆశా వర్కర్లు త్వరలో రాష్ట్ర వ్యాప్త పోరాటానికి సిద్ధం కావాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక పాతగుంటూరు, సిఐటియు కార్యాలయంలో జ్యోతి అధ్యక్షతన జరిగిన ఆశ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) జిల్లా సమావేశంలో ఆయన ప్రసంగించారు.ఆశ వర్కర్ల సమస్యలపై సంక్షేమ పథకాలు అమలు చేయకుండా నిలిపివేయడం అన్యాయమని అన్నారు. ప్రభుత్వం ఆశ వర్కర్లకు ఒక ప్రక్క జీతాలు పెంపుదల చేశామని చెబుతూ మరో ప్రక్క వారికి ఇప్పటివరకు అమలు అవుతున్న సంక్షేమ పథకాలను రద్దు చేయడం పట్ల అన్యాయమని పేర్కొన్నారు. అతి తక్కువ వేతనాలతో పూర్తి కాలం పనిచేస్తున్న ఆశా వర్కర్లపై రోజురోజుకూ అదనపు పని భారం మోపుతూ వెట్టి చాకిరికి గురి చేస్తున్నారని అన్నారు. ఎంతో కాలం నుండి ఆశ వర్కర్లకు అమలు జరుగుతున్న వైధవ్య పెన్షన్, అమ్మ ఒడి, బియ్యం కార్డు తదితర సంక్షేమ పథకాలను నిలిపివేయడం అంటే వారి కుటుంబాలను అర్ధంతరంగా బజారున పడవేయడమేనని అన్నారు. ఆశా వర్కర్లను ఉద్యోగులుగా పేర్కొంటూ వారికి ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించే సెలవులు గానీ ఇతర సౌకర్యాలు గానీ ఏవి అమలు చేయట్లేదని, చివరికి మెటర్నిటీ లీవ్‌కు కూడా నోచుకోవట్లేదని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు 62 ఏళ్లకు రిటైర్మెంట్ వయస్సు పెంపుదల చేసిన ప్రభుత్వం ఆశా వర్కర్లను మాత్రం 60 ఏళ్లకే రిటైర్మెంట్ చేయడం, ఎలాంటి రిటైర్మెంట్ సౌకర్యాలు లేకుండా ఇళ్లకు పంపడం సరైనది కాదని అన్నారు. ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారానికి త్వరలో రాష్ట్రవ్యాప్త పోరాటానికి పూనుకోనున్నారని అందుకు జిల్లాలో సన్నాహకంగా విస్తృత సమావేశాలు, సదస్సులు, యాత్రలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో యూనియన్ జిల్లా నాయకులు కుమారి లక్ష్మి వీరమ్మ తదితరులు పాల్గొన్నారు

సమావేశంలో మాట్లాడుతున్న నేతాజి

సత్కారం పొందుతున్న రవికుమార్

రవికుమార్‌కు టిడిపి నాయకుల సత్కారం

ప్రజాశక్తి-సత్తెనపల్లి

ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా సత్తెనపల్లికి చెందిన పౌరాణిక కళాకారుడు, గాయకుడు బెజగం రవికుమార్‌ను సోమవారం నరసరావుపేటలో టిడిపి నాయకులు సన్మానించారు. ఎన్నో పౌరాణిక పాత్రలు వేసి ప్రపంచంలో తనకు మరెవరు సాటి లేరని నిరూపించిన నందమూరి తారక రామారావు స్ఫూర్తితో నటనలో మరింతగా రాణించాలని ఆకాంక్షించారు. సత్కరించిన వారిలో టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు జీవీ ఆంజనేయులు, నాయకులు బ్రహ్మారెడ్డి, శివనాగమల్లేశ్వరరావు ఉన్నారు.

టిడ్కో ఇళ్ల నివాసితుల సమస్యలపై వినతి

ప్రజాశక్తి - చిలకలూరిపేట

టిడ్కో ఇళ్లల్లో నివాసం ఉంటున్న లబ్ధిదార్లు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వాటిని వెంటనే పరిష్కరించాలని సిపిఐ ఏరియా కార్యదర్శి ఎన్.రామసుబ్బాయమ్మ కోరారు. ఈ మేరకు మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, కమిషనర్ సిహెచ్ గోవిందరావును టిట్కో నివాసితులతో కలిసి మంగళవారం వినతిపత్రం ఇచ్చారు. తాగునీటిని ఉదయం, సాయంత్రం సరఫరా చేయాలని, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, ఖాళీ స్థలాల్లో చెట్లకంపను తొలగించాలని కోరారు. పార్కులు, కమ్యునిటీ హాలును వినియోగంలోకి తేవాలన్నారు. చిలకలూరిపేట ఆర్టీసీ డిపో నుంచి ఉదయం, సాయంత్రం రెండు సార్లు రవాణా ఏర్పాటు చేయాలని కోరారు. గృహ సముదాయం మార్గంలో మందుబాబుల ఆగడాలను నివారించి రక్షణ చర్యలు చేపట్టాలని విన్నవించారు.

బలుసుపాడులో చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - పెదకూరపాడు

యూత్ కాంగ్రెస్ పల్నాడు జిల్లా అధ్యక్షులు జి.గోపి ఆధ్వర్యంలో మండలంలోని బలుసుపాడు గ్రామ శివారు టవర్ వద్ద చలివేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ యువత సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. చలివేంద్రాన్ని నెలపాటు నిర్వహిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఎం.ఉదయశంకర్, సురేష్, బి.శివ, ఆర్.జాను పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - మాచర్ల

పేదలకు వైఎస్ఆర్ బీమా ఎంతో అండగా ఉంటుందని మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి అన్నారు. స్థానిక 25వ వార్డుకు చెందిన పెట్ల ఏడుకొండలు ఇటీవల అనారోగ్యంతో మరణించగా మట్టి ఖర్చుల నిమిత్తం అతని కుటుంబ సభ్యులకు రూ.10 వేలను చైర్మన్ మంగళవారం అందించారు.

'అల్లం'త దూరానికి ధర

- రూ.70 నుండి రూ.270 వరకు అనూహ్యంగా పెరుగుదల
- అమ్మడం మానేసిన వీధి విక్రేతలు
- హోల్‌సేల్ అమ్మకాలూ సగానికి
- భారీగా తగ్గిన గృహ వినియోగం

ప్రజాశక్తి - చిలకలూరిపేట



ఒకసారి మిర్చి.. ఇంకోసారి టమాట... మరోసారి ఉల్లి.. ఈసారి అల్లం.. ధరలు విపరీతంగా పెరిగి సామాన్యులను హడలెత్తిస్తోంది. ఆరోగ్యానికి ఉపకరించే అల్లం ధర చూస్తే కళ్లు తిరుగుతున్నాయి. వారం కిందట కిలో అల్లం రూ.70-80 వరకు ఉండగా ఇప్పుడు రూ.250-270 వరకూ పెరిగింది. దీంతో అల్లం కొనుగోలు, వినియోగం గణనీయంగా పడిపోయింది. చిలకలూరిపేట పట్టణంలో ప్రతిరోజూ 60-80 బస్తాల (బస్తాకు 50 కిలోలు) అల్లాన్ని హోల్‌సేల్ దుకాణదార్లు అమ్మేవారు. అదే మండలంలో అయితే 130-150 బస్తాల వరకూ ఉండేది. అయితే ఇప్పుడు మండల పరిధిలో 50-70 బస్తాల అమ్మకమే గగనమవుతుండగా పట్టణంలోనూ సగానికిసగం అమ్మకాలు పడిపోయినట్లు విక్రేతలు చెబుతున్నారు.

మొన్నటి వరకూ పట్టణంలో ఎక్కడంటే అక్కడ సుమారు 20-25 మందికిపైగా మహిళలు అద్దెకు తీసుకున్న నెట్టుడు బల్లపై అల్లాన్ని అమ్ముతూ జీవనోపాధి పొందేవారు. తాజాగా పెరిగిన ధరలతో తమవద్ద కొనేవారు కరువయ్యారని, వారంతా విక్రయాలు ఆపేశారు. మార్కెట్‌లో సైతం ఇద్దరు ముగ్గురే అమ్ముతున్నారు. కేవలం హోల్‌సేల్ షాపులు, ఇతర సరుకులనూ అమ్మే దుకాణాల్లో మాత్రమే అల్లం ఉంటోంది. శుభాకార్యాల్లో తప్పనిసరిగా వాడాల్సి వచ్చినప్పుడే కొంటున్నారని, సాధారణ గృహ వినియోగం గణనీయంగా తగ్గించారని తెలుస్తోంది. అల్లం పేస్టు ప్యాకెట్ల ధరలూ పెరిగాయి. మరోవైపు హోటళ్లు, టీ షాపుల్లోనూ ఈ ప్రతికూల ప్రభావం కనిపిస్తోంది. గతంలో టిఫిన్ హోటళ్లలో అల్లం చెట్నీ వేసేవారు సైతం ఇప్పుడు ఆపేశారు. ఇతర వంట పదార్థాల్లోనూ అల్లాన్ని బాగా తగ్గించారు. అయితే అల్లం ధర ఇంతగా పెరగడానికి కారణాలు మాత్రం ఎవ్వరికీ అంతుబట్టడం లేదు. దీనిపై అధికారులు సత్వరమే స్పందించి పరిస్థితిని చక్కదిద్దాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రధాన కూడలిలోని అంబేద్కర్ పార్కులో సేదదీరుతున్న గ్రామీణులు

ఉపశమనం కోసం తహతహ

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల పట్టణానికి పలు అవసరాల నిమిత్తం చుట్టు ప్రక్కల గ్రామాల నుండి వచ్చే ప్రజల కోసం అంబేద్కర్ సెంటర్‌లో వేసవి శిబిరాన్ని ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. వేసవి తీవ్రత నేపథ్యంలో కొద్దిసేపు సేదదీరడానికి వీల్లేక నాన అవస్థలు పడుతున్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న అంబేద్కర్ పార్క్‌లోని చెట్ల నీడన ఎండను తప్పించుకునేందుకు సమయం గడుపుతున్నారు. చుట్టు ప్రక్కల గ్రామాల నుండి మాచర్ల పట్టణానికి రోజు వేల సంఖ్యలో సరకుల కోసం, వైద్య అవసరాల కోసం ప్రజలు రాకపోకలు సాగిస్తారు. తిరిగి వారి గ్రామాలకు వెళ్లే బస్సు కోసం వేచి ఉండాల్సి వస్తుంది. మధ్యాహ్న సమయంలో మండే ఎండలో నీడ కోసం వారు పడే బాధ వర్ణనాతీతం. గతంలో ఒకసారి ఎండలు ఎక్కువగా ఉన్న సమయంలో టెంట్లు, కుర్చీలు వేసి వేసవి శిబిరాలను నడిపారు. ఇదే తరహాలో పట్టణంలోని ప్రధాన కూడళ్లలో శిబిరాలను ఏర్పాటు చేయాలని పట్టణ ప్రజలతోపాటు చుట్టుపక్కల ప్రాంతాలవారు కోరుతున్నారు.

టిడిపి నుండి వైసిపిలోకి

ప్రజాశక్తి - మాచర్ల

ఇతర పార్టీల నుండి తమను నమ్మి వైసిపిలో చేరిన వారికి అండగా ఉంటామని ఎమ్మెల్యే పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి అన్నారు. టిడిపిలో కౌన్సిలర్‌గా పని చేసిన తిరుమలకొండ హనుమాయమ్మ, ఆమె భర్త ఇసుక ఆంజనేయులు, వారి అనుచరులు మంగళవారం వైసిపిలో చేరారు. స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో వీరికి పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి వైసిపి కండువాలు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, మాజీ చైర్మన్ టి.కిషోర్, నాయకులు సిహెచ్.కాశయ్య, ఎం.సంతోష్ పాల్గొన్నారు.

పౌర్ణమి సందర్భంగా అరుణాచలానికి ప్రత్యేక బస్సు

ప్రజాశక్తి - నరసరావుపేట

పౌర్ణమి సందర్భంగా వచ్చే నెల 4న తమిళనాడు రాష్ట్రంలోని అరుణాచలం గిరి ప్రదక్షణకు వెళ్లేవారికోసం నరసరావుపేట డిపో నుండి సూపర్ లగ్జరీ బస్సు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ బి.వీరాస్వామి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బస్సు వచ్చే నెల 2న రాత్రి 10 గంటలకు నరసరావుపేట నుండి బయలుదేరి శ్రీకాళహస్తి, కాణిపాకం, గోల్డెన్ టెంపుల్, దర్శించుకుంటూ 4వ తేదీ ఉదయం అరుణాచలానికి చేరుకుంటుందని తెలిపారు. గిరి ప్రదక్షిణ అరుణాచలేశ్వరుని దర్శనం అయిన తర్వాత అదే రోజు సాయంత్రం బయలుదేరి 5వ తేదీ నరసరావుపేట చేరుకుంటుందని పేర్కొన్నారు. ఒక్కో టిక్కెట్ ధర రూ.2550గా నిర్ణయించామని, మరిన్ని వివరాలకు 7382896041, 7382896038, 9959225428 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

విద్యుత్ కోతలు, బిల్లులపై టిడిపి నిరసన

వినుకొండ

ప్రజాశక్తి - వినుకొండ

అప్రకటిత విద్యుత్ కోతలు వద్దని, పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ టిడిపి ఆధ్వర్యంలో మంగళవారం నిరసన చేపట్టారు. పట్టణంలోని కారంపూడి రోడ్డులో ఉన్న సబ్‌స్టేషన్ వద్దకు ర్యాలీగా వెళ్లి ధర్నా చేశారు. ఈ సందర్భంగా నాయకులు పి.దాసయ్య, ఎస్.జానీబాష, పి.సురేష్ బాబు, పి.పూర్ణ మాట్లాడారు. ట్రూఅప్, సర్‌ఛార్జీల పేరుతో ప్రజలపై భారం మోపుతున్నారని, నాలుగేళ్లలో ఏడుసార్లు కరెంటు ఛార్జీలు పెంచారని, రూ.57 వేల కోట్ల భారాలు వేశారని విమర్శించారు. స్మార్ట్ మీటర్ల పేరుతో రూ.6 వేల కోట్లు ప్రజల నుండి దోపిడీ చేస్తున్నారని, కంపెనీలకు బినామీ పేర్లతో దోచిపెడుతున్నారని మండిపడ్డారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో జి.వెంకయ్య, ఎం.ఆంజనేయులు, వి.ఆనంద్, కె.వెంకటరెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - నూజెండ్ల

టిడిపి మండల అధ్యక్షులు పి.మురళియాదవ్ ఆధ్వర్యంలో స్థానిక సబ్‌స్టేషన్ వద్ద నిరసన చేపట్టారు. జిడిసిసిబి మాజీ డైరెక్టర్ గంగినేని ఆంజనేయులు, నాయకులు వి.పేరయ్య, బి.అంజయ్య, బి.అంజిరెడ్డి, సూరి, గురునాథం, బ్రహ్మయ్య, మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - నరసరావుపేట

నరసరావుపేట

పరిపాలన చేతకాని ముఖ్యమంత్రి దిగిపోవాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయం వద్ద చేపట్టిన నిరసనలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచిందని, మరోవైపు విద్యుత్ బిల్లులకు సంక్షేమ పథకాలకు లింకు పెట్టి పథకాలను సామాన్యులకు అందకుండా కుట్ర పన్నుతోందని విమర్శించారు. సంక్షేమం పేరుతో పంచి పన్నుల పేరుతో మూడింతలు వసూలు చేసే ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టి నగదు బదిలీ పథకమని బూటకపు మాటలు చెబుతున్నారని మండిపడ్డారు. నిత్యవసర వస్తువుల ధరలు, ఆస్తి, నీటి, చెత్త పన్నులు వేసి సామాన్య ప్రజలపై మోయలేని భారాలు మోపారన్నారు. కార్యక్రమంలో నాయకులు ఐ.రామారావు, పి.రామిరెడ్డి, కె.బాబు, మాబు, సిహెచ్.బాలు, కె.సంజీవ్‌రావు, కె.వెంకట్రావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

టిడిపి రాష్ట్ర నాయకులు చౌట శ్రీనివాసరావు, మన్నెం శివనాగమల్లేశ్వరావు ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న విద్యుత్ ఉప కేంద్రం వద్ద టిడిపి శ్రేణులు బైఠాయించాయి. అనంతరం సహాయ ఇంజినీర్ రవికిరణ్‌కు వినతి పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో ఎ.సాంబయ్య, కె.శ్రీనివాస రావు, చంద్రశేఖర్, డి.శ్రీనివాస్, పి.సుదీర్ పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల క్లెయిమ్‌లను పరిష్కరించాలి

ప్రజాశక్తి-గుంటూరు

భవన నిర్మాణ కార్మికులకు పెండింగ్ క్లెయిమ్స్‌ను వెంటనే విడుదల చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి దండా లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. గుంటూరు నగర భవన నిర్మాణ కార్మిక సంఘం డొంక రోడ్డు విస్తృత సమావేశం నగర తూర్పు కమిటీ అధ్యక్షులు పి.దీవెనరావు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. సమావేశంలో దండా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న సంక్షేమ బోర్డును రాష్ట్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా టైంలో కార్మికులకు సహాయం చేయాలని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా ప్రభుత్వం పట్టించుకోకపోవడం వలన భవన నిర్మాణ కార్మికులు అనేక ఇబ్బందులకు పడ్డారని పేర్కొన్నారు. మిగతా రాష్ట్రాల్లో ప్రభుత్వాలు సంక్షేమ బోర్డు ద్వారా కార్మికులకు సహాయం చేస్తుంటే మన రాష్ట్రంలో మాత్రం ఏ సహాయమూ చేయట్లేదని విమర్శించారు. సిఐటియు నగర తూర్పు కమిటీ ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ భవన నిర్మాణ మెటీరియల్ ధరలు విపరీతంగా పెరగటం వలన కార్మికులకు తగినంత పని దొరకట్లేదని అన్నారు. పని జరిగే క్రమంలో ప్రమాదం జరిగితే సంక్షేమ బోర్డు ఉన్నా కార్మికులకు ఉపయోగపడట్లేదని అన్నారు. కార్మికులందరూ ఐక్యంగా ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. సమావేశం అనంతరం ఏడుగురు సభ్యులతో నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా కె.శ్రీనివాసరావు, అధ్యక్షులుగా కె.సీతయ్య, ప్రధాన కార్యదర్శిగా పఠాన్ కాజాఖాన్, కోశాధికారిగా సారథిని ఎన్నికయ్యారు.సమావేశంలో గాబ్రియేలు, రాజు, సారథి, నరసింహారావు, సుబ్బారెడి, శివయ్య, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న దండా లక్ష్మీనారాయణ

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

ఎపిజిఇఎ గుంటూరు జిల్లా అధ్యక్షులు చాంద్‌బాష

ప్రజాశక్తి - తాడికొండ

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పై ప్రభుత్వం స్పందించక పోవడం వలన ఉద్యోగులు పోరుబాట పట్టారని ఏపీజీఈఏ గుంటూరు జిల్లా అధ్యక్షులు చాంద్ బాష తెలిపారు. మంగళవారం తాడికింద తహసీల్దార్ కార్యాలయం వద్ద జరిగిన రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వద్ద ఉన్న ప్రధాన డిమాండ్లు సిపిఎస్ రద్దు చేయడం కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించటం ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వడం తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేసారు. లేని పక్షం నవంబర్ ఒకటో తేదీ నుంచి నిరవధిక సమ్మెకు వెళ్లడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం సిద్ధంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కెవిఎస్ శివారెడ్డి నగర శాఖ అధ్యక్షులు వై నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు దక్షిణామూర్తి సుబ్బారావు, కార్యదర్శి సుమిత్రాదేవి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు శవయాత్ర పై ఫిర్యాదు

ప్రజాశక్తి - తుళ్లూరు : సోమవారం రాజధాని ప్రాంతంలో చంద్రబాబుతో పాటు మరికొందరి శవ యాత్రకు కారకులైన వైసిపి నాయకులపై చర్యలు తీసుకోవాలని టిడిపి టిడిపి ఎస్సీ సెల్ నాయకులు గడ్డం మార్టిన్, పులి చిన్నా, సరిగల డేవిడ్, మేరిగ నాగేశ్వరరావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తక్షణమే వారిని అరెస్ట్ చేయాలని కోరుతూ మంగళవారం సిఐ ఆనందరావుకు వినతి పత్రం అందజేశారు. చంద్రబాబు రాజధాని అమరావతిలో దళితులు, ఇతర పేద వర్గాల రైతుల పొలాలకు ప్యాకేజి ఇచ్చి అమ్ముకోవటానికి వీలు కల్పించారని అన్నారు.భూమిలేని పేదలకు రూ 2500 పెన్షన్ ఇచ్చారని చెప్పారు. జగన్ మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు అమరావతిలో పర్యటించి అసైన్డ్ రైతులకు పట్టా భూములతో సమాన ప్యాకేజీ ఇస్తామని నేటి వరకూ అమలు చేయలేదన్నారు. రాజధాని అమరావతిని స్మశానమని ఇప్పుడు ఇళ్ళ స్థలాలు ఎలా ఇస్తున్నారని నిలదీశారు.పోలీసులు పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారని అన్నారు

దుగ్గిరాల లాకులను పరిశీలిస్తున్న నాయకులు

కాల్వలు, లాకులు మరమ్మతులు చేయాలి

ప్రజాశక్తి-తెనాలి

కాలువ కట్టలు, లాకుల మరమ్మతులకు అధికారులు చర్యలు తీసుకోవాలని పట్టణ పరిసర ప్రాంత అభివృద్ధి సంఘం అధ్యక్షులు దరిశి శివకోటేశ్వరరావు డిమాండ్ చేశారు. సంఘం తరఫున నిర్వహించే సామాజిక ఉద్యమాల్లో బాగంగా మంగళవారం దుగ్గిరాల లాకులను పరిశీలించారు. వాస్తవానికి దుగ్గిరాల నుంచి కృష్ణా పశ్చిమ డెల్టా కాలువ నుంచి కొమ్మ మూరు కెనాల్, తూర్పు కాలువ, పడమర కాలువ, నిజాంపట్నం కాలువకు నీరు విడిపోతుంది. దుగ్గిరాల్లో ఏర్పాటు చేసిన లాకుల ద్వారా నీటి నియంత్రణ జరుగుతుంది. గతంలో లాకులు, కాలువ కట్టలు ప్రతి ఏడాది మరమ్మతులు చేసేవారు. అయితే సంఘం బృందం పరిశీలనలో లాకుల గేట్లకు చెక్క దుంగలు అడ్డుపెట్టి ఉండటం, గేట్లు తుప్పు పట్టడం, కాలువ కట్టలు బలహీనంగా ఉండటాన్ని గుర్తించారు. ఖరీఫ్‌లో నీటి విడుదల, రానున్న వర్షాకాలంలో నీటి నియంత్రణ వంటివి పగడ్బందీగాఉండాలని, లేకుండా పంటలు మునిగిపోయే ప్రమాదం ఉందని, దిగువ ప్రాంతాలకు తాగునీటకి కూడా ఈ కాలువలే ఆధారం కనుక తక్షణమే కాల్వకట్లలు బలోపేతం చేసి, లాకుల గేట్లకు మరమ్మతులు చేయాలని సంబంధిత అధికారులను నాయకులు బొమ్మదేవర వెంకటేశ్వరరావు, ఆర్ఎస్ శంకరరావు, అబ్దుల్ ఆరిఫ్, వి.పేరిరెడ్డి డిమాండ్ చేశారు.

ఆటపాటలు జీవితంలో భాగం కావాలి

ప్రజాశక్తి-తాడేపల్లి

విద్యార్థులకు చదువుతో పాటు ఆటలు పాటలు కూడా భాగం కావాలని నవజీవన్ బాలభవన్ ప్రోగ్రామ్ మేజేనేర్ జి.శేఖర్‌బాబు తెలిపారు. పెనుమాక గ్రామంలోని చిగురు ఆశ్రమంలో హెచ్‌ఐవి బాధిత కుటుంబాల విద్యార్థులకు వేసవి శిక్షణా శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల శక్తి సామర్థ్యాల పెరుగుదలకు క్యాంపు ఉపయోగపడుతుందన్నారు. మట్టితో అనేక కళారూపాలను విద్యార్థుల తయారు చేశారు. క్రాఫ్ట్ వర్క్ ద్వారా పేపరుతో తమ నైపుణ్యాలను ప్రదర్శించారు. అలాగే ఉదయగిరి, కొండపల్లి బొమ్మల తయారీపై అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన కల్పించారు. డాన్సులు నేర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర క్రాఫ్ట్ కౌన్సిల్ వికాసం నుంచి రాజేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుజాత, జోనల్ కోఆర్డినేటర్ కె.ప్రియాంక, జె.ఆంజనేయులు, వాణి, సైకాలజిస్టు జి.అనూష, డాన్స్ మాస్టారు నవీన్, హైమావతి, శ్రీనివాసరావు, దుర్గ, రాణి పాల్గొన్నారు.

40 మంది మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరిలో మహిళల జీవనోపాధి, ఆదాయ మార్గాలను పెంచడమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్త్రీశక్తి కార్యక్రమాన్ని ప్రారంభించారని రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి అన్నారు. స్త్రీశక్తి కార్యక్రమంలో భాగంగా మంగళగిరి టౌన్, మంగళగిరి రూరల్ మండలంలో కుట్టు మిషన్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు మంగళగిరి ఎమ్మెస్సెస్ భవన్‌లో నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం సర్టిఫికెట్లు, కుట్టు మిషన్లను ఉచితంగా పంపిణీ చేశారు. 12వ బ్యాచ్‌లో 40 మంది మహిళలు 60 రోజుల పాటు శిక్షణ పొందారు. ఈ సందర్భంగా తమ్మిశెట్టి జానకీదేవి మాట్లాడుతూ నారా లోకేష్ సహకారంతో ఇప్పటి వరకు నియోజకవర్గంలో 12 బ్యాచ్‌ల ద్వారా మహిళలకు కుట్టు మిషన్‌లో శిక్షణ ఇచ్చి వారి జీవనోపాధి నిమిత్తం 480 కుట్టు మిషన్లను ఉచితంగా అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు తమ్మిశెట్టి జానకీదేవి, రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య, నియోజకవర్గ తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మంచికళపూడి వైష్ణవి, మంగళగిరి పట్టణ తెలుగుమహిళ అధ్యక్షురాలు ఊట్ల దుర్గమల్లేశ్వరి, మంగళగిరి పట్టణ తెలుగుమహిళ ప్రధాన కార్యదర్శి వాసా పద్మ, మంగళగిరి మండల తెలుగుమహిళ ప్రధాన కార్యదర్శి అప్పల శాంతి, మంగళగిరి మండల తెలుగుమహిళ కార్యనిర్వాహక కార్యదర్శి కానూరి రమాదేవి, తెలుగు మహిళలు పాల్గొన్నారు.

అనారోగ్య బాధితులకు సిఎం సాయం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

సిఎం జగన్ మంగళవారం గుంటూరు వచ్చిన సందర్భంలో అనారోగ్య, ఆర్థిక సమస్యలతో సహాయం కోసం వచ్చిన ప్రజలను ప్రత్యేకంగా హెలిప్యాడ్ ప్రాంగణానికి పిలిపించుకొని వారి సమస్యలను తెలుసు కున్నారు. బాధితులకు 24 గంటల్లోనే సహాయం అందించాలని జిల్లా కలెక్టర్ ను ముఖ్యమంత్రి ఆదేశించారు. గుంటూరు కొరిటపాడు గౌతమి నగర్ 2 వ లైన్ కు చెందిన వీర్ల కోటేశ్వర రావు దంపతులు 7 సంవత్సరాల వయస్సు ఉన్న తమ రెండవ కుమారుడు వీర్ల నవీన్ ఆరు నెలల వయసు నుండి తలసేమియా వ్యాధితో బాధపడుతున్నాడని చెప్పగా ముఖ్యమంత్రి స్పందిస్తూ ఇంటి స్థలం పట్టా మంజూరు చేయాలని, న్యూరో ట్రాన్స్ ప్లాంటేషన్ కు అవసరమైన ఆర్థిక సాయం అందించాలని, పాత గుంటూరు బాలాజీ నగర్‌కు చెందిన ఎస్. శివలక్ష్మీ గుంటూరు నగరపాలక సంస్థలో స్వీపర్ గా పని చేస్తూ 2011 నుండి అనధికారికంగా సెలవు పెట్టడంతో 2015 లో ఉద్యోగం నుండి తొలగించారన్నారు. ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నామని, తన కుమారుడికి ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలన్న వినతికి ముఖ్యమంత్రి స్పందిస్తూ శివలక్ష్మీ కుమారిడికి ఔట్ సోర్సింగ్ ఉద్యోగం 24 గంటల్లో ఇవ్వాలని, మేడికొండూరు మండలం జంగం గుంట్లపాలెం కు చెందిన బొప్పా పేరి రెడ్డి కిడ్నీ క్యాన్సర్ తో బాధపడుతుండడంతో ఎడమ కిడ్నీ తొలగించారని, వైయస్సార్ ఆరోగ్యశ్రీ సహకారంతో పూర్తి స్థాయిలో చికిత్స అందించారని, ప్రస్తుతం మెరుగైన వైద్యం కోసం, ఉపాధి కోసం ఆర్థిక సాయం అందించాలన్న వినతికి ముఖమంత్రి స్పందిస్తూ బొప్పా పేరి రెడ్డి ఉపాధి నిమిత్తం రూ. లక్ష ఆర్థిక సాయం అందించాలని, మెరుగైన వైద్య సాయం కోసం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. హామీల అమలులో భాగంగా . బొప్పా పేరి రెడ్డి కి రూ.లక్ష చెక్కును అందించారు. శాసన మండలి సభ్యులు లేళ్ళ అప్పిరెడ్డి, జెడ్‌పి చైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా, జాయింట్ కలెక్టర్ రాజకుమారి పాల్గొన్నారు. **సిఎంకు స్వాగతం :** మద్దాలి గిరి కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు గుంటూరు వచ్చిన సిఎం జగన్‌కు స్థానిక పోలీసు పేరేడ్‌గ్రౌండ్స్‌లో వైసిపి నాయకులు ఘన స్వాగతం పలికా రు. స్వాగతం పలికిన వారిలో మంత్రులు విడదల రజనీ, మేరుగ నాగార్జున, శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, గుంటూరు జిల్లా ఎస్పీ ఆరిఫ్ హాఫిజ్, శాసన మండలి సభ్యులు లేళ్ళ అప్పిరెడ్డి, మురుగుడు హనుమంత రావు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ హెనీ కత్తెర క్రిస్టినా, నగరపాలక సంస్థ మేయర్ కావటి మనోహర నాయుడు, మాజీ మంత్రి డొక్కా మాణిక్య వర ప్రసాద రావు, మేకతోటి సుచరిత, శాసన సభ్యులు అన్నబత్తుని శివకుమార్, కిలారి వెంకట రోశయ్య, జిల్లా సంయుక్త కలెక్టర్ జి. రాజ కుమారి, రాష్ట్ర శాలివాహన కుమ్మరి కార్పొరేషన్ చైర్మన్ యం. పురుషోత్తం, కృష్ణ బలిజ, పూసల కార్పొరేషన్ చైర్ పర్సన్ కోలా భవాని మణి కంఠ, గ్రంధాలయ పరిషత్ చైర్మన్ యం. శేషగిరి రావు, డిసిసిబి ఛైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు, మాజీ పార్లమెంట్ సభ్యులు మోదుగుల వేణుగోపాల్ రెడ్డి, ఆర్‌డివో ప్రభాకర రెడ్డి, డిప్యూటీ మేయర్లు వనమా వజ్రబాబు, షేక్. సజీలా ఉన్నారు.

పనితీరును ప్రోత్సహించేందుకే పురస్కారాలు

ఉత్తమ సేవలందించిన వాలంటీర్ల సన్మాన సభలో ఎమ్మెల్యే శివకుమార్

తెనాలిలో సత్కారం

ప్రజాశక్తి తెనాలి

అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తున్న వాలంటీర్లను ప్రోత్సహించేందుకు, వారి పనితీరు మరింత మెరుగుపడేందుకు పురస్కారాలను అందిస్తున్నట్టు ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్థానిక రామకష్ణ కవి కళాక్షేత్రంలో మంగళవారం వార్డు వాలంటీర్లను సేవావజ్ర, సేవా రత్న, సేవా మిత్ర పురస్కారాలతో సత్కరించారు. పట్టణంలోని 16 నుంచి 30 వార్డ్ సచివాలయాల్లో ఎంపిక చేసిన వాలంటీర్లకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే చేతుల మీదుగా పురస్కార ప్రదానం జరిగింది. కార్యక్రమంలో చైర్ పర్సన్ సయ్యద్ ఖలేదా నసీం, కమిషనర్ ఎం జస్వంత్ రావు, వైస్ చైర్మన్లు మాలేపాటి హరిప్రసాద్, గుంటూరు కోటేశ్వరరావు, నాయకులు కావేరి నిర్మల, మన్నవ ప్రభాకర్, బూరెల దుర్గా ప్రసాద్, టి.రామయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ప్రత్తిపాడు : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వాలంటరీ వ్యవస్థ ఏర్పాటు చేసి రాష్ట్రంలోని ప్రతి ఇంటికి ప్రభుత్వానికి చేరవ చేసి ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటికి అందిస్తున్నారని మాజి మంత్రి ప్రత్తిపాడు నీయోజక వర్గం ఎంఎల్ ఎ మేకతోటి సూచరిత అన్నరు. మంగళ వారం ప్రత్తిపాడు మండల కేంద్రం లో జిల్లా పరిషత్ పాటశాలలో వలంటీర్ లకు అవార్డుల ఎంపిడిఒ అధ్యక్షతన జరిగింది. జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమానికి ప్రారంభించారు అవార్డులు పొందిన ప్రతి ఒక్కరిని దుశాల్వాతో సత్కరించారు **ప్రజాశక్తి - ఫిరంగిపురం :** స్థానిక మండలంలోని మేరికపూడి గ్రామ సచివాలయ ఆవరణలో వార్డు వాలంటీర్లుగా ఉత్తమ సేవలందించిన వారికి శాలువా నగదు ప్రశంసా పత్రాలతో సత్కరించారు. కార్యక్రమంలో జడ్పిటిసి డి కత్తి రేణమ్మ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

అలవెన్స్‌తో పనిచేసే ఉపాధ్యాయుల జాబితా రద్దు

ప్రజాశక్తి-గుంటూరు

ఉమ్మడి గుంటూరు జిల్లాలోని ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ల కోసం రూ.2500లతో పనిచేసేందుకు అంగీకారం తెలిపిన వారి జాబితాను రద్దు చేసినట్లు, సీనియారిటీ జాబితాను మళ్లీ తాజాగా **www.deogntblogspot.com** లో ఉంచినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి పి.శైలజ ఒక ప్రకటనలో తెలిపారు. హెచ్‌ఎంలు, స్కూల్ అసిస్టెంట్ల పదోన్నతి కోసం నాట్ విల్లింగ్ ఇవ్వదలిచిన వారు, సీనియారిటీ జాబితాపై అభ్యంతరాలు వ్యక్తం చేసే వారు, సీనియారిటీ జాబితాను పరిశీలించుకొని ఈనెల 24, 25 తేదీల్లో డిఇఒ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లలో అందించాలని తెలిపారు. హెచ్‌ఎంలు, స్కూల్ అసిస్టెంట్ల సీనియారిటీ జాబితాలో తమ పేరు ఉండి నాట్ విల్లింగ్ ఇవ్వని పక్షంలో పదోన్నతులకు అర్హులుగా పరిగణిస్తూ తమ ఖాళీలను జరగబోయే బదిలీల్లో చూపించటం జరుగుతుందని చెప్పారు. కావున ఉప విద్యాశాఖ అధికారులు ఎంఇఒలు, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.

తాగునీటి సరఫరాకు నేడు అంతరాయం

ప్రజాశక్తి-గుంటూరు

తాగునీటి సరఫరాపై ప్రజల నుండి అందిన ఫిర్యాదుల మేరకు, లీకులు మరమ్మతులు చేసి మెరుగైన సరఫరా అందించేలా చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ ఆదేశాల మేరకు నెహ్రూనగర్ నుండి లక్ష్మీపురం సరఫరా జరిగే 800 డయా పైప్‌లైన్‌కు సంజీవయ్య నగర్ రైల్వే గేటు వద్ద ఏర్పడిన లీకు మరమ్మతులను బుధవారం చేపడుతున్నట్లు నగరపాలక సంస్థ ఎస్.ఈ. పివికే.భాస్కర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నెహ్రూ నగర్ రిజర్వాయర్ నుండి హెచ్.ఎల్.ఆర్.కు తాగునీరు సరఫరా ప్రస్తుతం 800 ఎం.ఎం.డయా పైప్‌లైన్‌పై సంజీవయ్య నగర్ రైల్వేగేటు వద్ద లీకు ఏర్పడి త్రాగునీరు వధాగా పోతుందని, సదరు లీకును బుధవారం ఉదయం సరఫరా అనంతరం మరమ్మతు చేయడానికి ప్రణాళిక సిద్ధం చేశామని చెప్పారు. ఈ మరమ్మతు పనుల వలన గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో బుధవారం ఉదయం సరఫరా యధావిదిగా జరుగుతుందని, సాయంత్రం సరఫరా జరిగే ప్రాంతాల్లో అంతరాయం కలుగుతుందని తెలిపారు. గురువారం ఉదయం నుండి సరఫరా యధావిధిగా జరుగుతుందన్నారు. బుధవారం సాయంత్రం పశ్చిమ నియోజకవర్గంలోని లక్ష్మీపురం, స్తంభాలగరువు, గుజ్జనగుండ్ల, ఏ.టి అగ్రహారం, ఎయంసి, హౌసింగ్ బోర్డు, కోర్టు కాంపౌండ్, కెవిపి కాలని, వికాస్ నగర్, శ్యామల నగర్, హనుమయ్యనగర్ తదితర ప్రాంతాల్లో త్రాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. కావున ప్రజలు జిఎంసికి సహకరించి, తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు.

ట్రోఫీని అందుకుంటున్న క్రీడాకారులు, కోచ్ మౌనిక

మినీఫుట్‌బాల్ పోటీల్లో గుంటూరు క్రీడాకారిణుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

ఉత్తరప్రదేశ్, ఆగ్ర పట్టణంలోని జాన్ విల్టన్ హైస్కూల్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి మినీ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో ఆంధ్రప్రదేశ్ తరపున అండర్ 14 విభాగంలో పాల్గొన్న గుంటూరుకు చెందిన క్రీడాకారులు ప్రతిభ చూపి ద్వితీయ స్థానంలో నిలిచారని మినీ ఫుట్‌బాల్ కోచ్ మౌనిక తెలిపారు. మంగళవారం ఆయా క్రీడాకారులు వై.పవనశ్రీ, యం.హన్నీ, ఎ.మేరిని ఆమె అభినందించారు. తల్లిదండ్రులు కూలి పనులు చేసుకుంటూ చదువుల్లో, క్రీడల్లో ప్రోత్సహించటం అభినందనీయమన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని పతకాలు గెలవాలని అన్నారు. తమ శిక్షణా సంస్థకు చెందిన క్రీడాకారులు జాతీయ స్థాయిలో పతకాలు గెలవటం గర్వకారణంగా ఉందన్నారు. ఆడపిల్లలు తలుచుకుంటే ఏదైనా సాధించగలరు అని మరోసారి నిరూపించారని పేర్కొన్నారు.

రేపు కోస్టల్ కేర్ హాస్పిటల్ వైద్యశిబిరం

ప్రజాశక్తి - గుంటూరు : కోస్టల్ కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఆర్టీసీ కాలనీ 6వ లైనులోని ఇండియన్ బ్లూమ్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఉచిత వైద్యశిబిరం ఉంటుందని ఆస్పత్రి నిర్వాహకులు తెలిపారు. కంటి పరీక్షలు చేసి తక్కువ ధరకే కళ్లజోళ్లు ఇస్తామని, ఆపరేషన్లు అవసరమైతే ఉచితంగా చేస్తామని, దంత పరీక్షలతోపాటు పళ్లను శుభ్రం చేస్తామని తెలిపారు. ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షలు చేయడంతోపాటు ఇసిజి, థైరాయిడ్ పరీక్షలను ఆస్పత్రిలో ఉచితంగా చేస్తామని తెలిపారు. వివరాలకు 9581447786 నంబర్‌కు సంప్రదించొచ్చని పేర్కొన్నారు.

ప్యాసింజర్ రైళ్ల రద్దును అడ్డుకోవాలి

ప్రజాశక్తి-గుంటూరు

పేద, మధ్యతరగతి ప్రజలకు చౌక ప్రయాణం అందిస్తున్న ప్యాసింజర్ రైళ్లను రద్దు చేసే ప్రక్రియను ప్రజలు అడ్డుకోవాలని ప్రజా ప్రతినిధులు, పార్టీలు, ప్రజా సంఘాలకు అవగాహన సంస్థ విజ్ఞప్తి చేసింది. స్థానిక అరండల్‌పేటలోని అవగాహన కార్యాలయంలో ప్యాసింజర్ రైళ్ల రద్దుకు నిరసనగా జరిగిన కార్యక్రమంలో రైల్వే ప్రయాణికుల సంఘం కార్యదర్శి వెంకటరత్నం మాట్లాడుతూ గుంటూరు, విజయవాడ రైల్వే డివిజన్ సహా పలు డివిజన్లలో ప్యాసింజర్ రైళ్లను రద్దు చేసే ప్రక్రియ ప్రారంభించినట్లు తెలుస్తుందని, ఇదే కొనసాగితే ముందు, ముందు సామాన్యులకు రైలు ప్రయాణం పూర్తిగా దూరం అవుతుందన్నారు. ఆర్టీసి ఛార్జీల కంటే తక్కువ ఉండటంతో పేద ప్రజలు రైళ్లలో అనేక కష్టనష్టాలకు ఓర్చి ప్రయాణిస్తున్నారని తెలిపారు. అటువంటి ప్యాసింజర్ రైళ్లు రద్దు చేస్తే రోజువారీ కూలి పనులు చేసుకునే లక్షల మంది పేదలు ఇబ్బంది పడతారన్నారు. యోగాచార్యులు అచ్యుత ఇందుశేఖర్ మాట్లాడుతూ కోవిడ్ సందర్భంగా రద్దు చేసిన ప్యాసింజర్ రైళ్లను ఈ మధ్యకాలంలో స్పెషల్ రైళ్లు పేరుతో నడుపుతూ రెండు, మూడు రెట్లు అదనంగా చార్జీలు వసూలు చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో బసవగుప్తా, ఎ.హరి, కొండా శివరామిరెడ్డి పాల్గొన్నారు.

ఫ్యామిలీ డాక్టర్ సేవలను ముందుగా తెలియజేయాలి

పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్

అంగన్వాడీ సెంటర్‌లో చిన్నారికి కలెక్టర్ అభినందన

ప్రజాశక్తి - నరసరావుపేట, రాజుపాలెం

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఫ్యామిలీ డాక్టర్ విధానంలో భాగంగా గ్రామీణ ప్రాంతాలలో చేపట్టనున్న వైద్య సేవలు గురించి వాలంటీర్ల ద్వారా ఒక్క రోజు ముందే తెలియజేయాలని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి ఆదేశించారు. పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి మంగళవారం రాజుపాలెం మండలం పరిధిలోని ఆర్ అండ్ ఆర్ కాలనీ ప్రాథమిక వైద్య ఆరోగ్యశాఖ ఉపకేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అమలు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఫ్యామిలీ డాక్టర్ విధానం అమలులో భాగంగా ముందురోజు ప్రజలకు వాలంటీర్ల ద్వారా సమాచారం పంపాల్సి ఉండగా, సచివాలయ వెల్ఫేర్ సెక్రటరీ, ఏఎన్‌ఎం, మహిళా పోలీస్ లు కలిసి సమావేశం నిర్వహించి ప్రణాళిక బద్ధంగా ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోక పోవడంతో జిల్లా కలెక్టర్ వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆదేశాలను పాటించకుండా విధుల్లో నిర్లక్ష్యం వహించడంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఫ్యామిలీ డాక్టర్ విధానం సక్రమంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని తాహశీల్దార్, ఎంపీడీవో, మండల వైద్యాధికారి లను ఆదేశించారు. అక్కడ నుంచి బయటకు వస్తున్న జిల్లా కలెక్టర్ ను ఆర్ అండ్ ఆర్ కాలనీవాసులు తాము తాగునీటికి ఇబ్బంది పడుతున్నామని, ఈ ప్రాంతంలో ఆర్వో ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని విన్నవించగా, మంజూరు చేయిస్తామని జిల్లా కలెక్టర్ భరోసా ఇచ్చారు. పక్కనే ఉన్న అంగన్వాడి సెంటర్‌ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. అంగన్వాడి లో ఉన్న చిన్నారులతో కొద్దిసేపు ముచ్చటించారు. అంగన్వాడి సెంటర్ లో 4 ఏళ్ల చిన్నారితో మాట్లాడగా, ఆ చిన్నారి అసమాన ప్రతిభను కనబరిస్తూ జిల్లా కలెక్టర్ ప్రశ్నించిన అంశాలకు సమాధానం ఇచ్చారు. దేశంలో ఉన్న 29 రాష్ట్రాల రాజధానుల వివరాలను చిన్నారి జవాబు ఇవ్వడం, మరికొన్ని ప్రశ్నలకు చక్కని సమాధానాలు ఇవ్వడంతో ఆ చిన్నారి తెలివితేటలకు ప్రత్యేకంగా

అంగన్వాడీ కేంద్రంలో మాట్లాడుతున్న కలెక్టర్

అభినందించారు. అంగన్వాడి సెంటర్‌ను నిర్వహిస్తున్న టీచర్, ఆయా పనితీరు పట్ల జిల్లా కలెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు. అంగన్వాడి సెంటర్ లోనికి వెళ్లడానికి చిన్నారులు పడుతున్న ఇబ్బందులను గమనించి, చిన్నారులు సులువుగా అంగన్వాడి సెంటర్ లోనికి వెళ్లేందుకు ఐరన్ మెష్ ఏర్పాటు చేయాలని పంచాయతీ రాజ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్‌ను ఆదేశించారు. ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఉన్న సరిహద్దు వివాదం ఉందన్న విషయం తెలుసుకున్న కలెక్టర్ సరిహద్దు వివాదాన్ని పరిష్కరించేందుకు వెంటనే సర్వే ప్రక్రియ పూర్తి చేసి నివేదిక అందజేయాలని ఆదేశించారు. ఈ ప్రాంతంలో త్వరలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేస్తామని జిల్లా కలెక్టర్ వారికి హామీ ఇచ్చారు. స్థానికంగా ఉంటున్న కొందరు ప్రజలు తమకు ప్రభుత్వం ఇచ్చారని, వాటికి రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరగలేదని జిల్లా కలెక్టర్ ముందు వాపోయారు. ఈ విషయంపై ప్రభుత్వానికి నివేదిక పంపామని, ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగానే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసి ధ్రువీకరణ పత్రాలను అందజేస్తామని జిల్లా కలెక్టర్ భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో తాహశీల్దార్ నళిని, పి.హెచ్.సి సబ్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ రవితేజ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పాల్గొన్నారు.

గతేడాది ఉద్యోగోన్నతి పొందిన

ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

గత సంవ త్సరం నిర్వహించిన ఉద్యోగోన్నతుల్లో అంగీకారం ఇచ్చిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.ఆదిలక్ష్మి, ఎం.కళాధర్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ చట్టపరంగా రావాల్సిన ఇంక్రిమెంట్లు కూడా ఇవ్వకుండా కేవలం రూ.2500లు అలవెన్స్ ఇస్తామని చెప్పి, ప్రమోషన్ అని నమ్మించి, ఐదు నెలలు పనిచేసిన తర్వాత ఆ ప్రమోషన్లు రద్దు చేసి, వెనక్కి పంపటం అన్యాయమన్నారు. ప్రస్తుతం జరిగే ప్రమోషన్లలోనైనా వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఉపాధ్యాయల అభ్యర్థనను పరిశీలించి, సవరణ ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. అలాగే ఉపాధ్యాయులకు రావాల్సిన అలవెన్స్ బకాయి మొత్తం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్యదర్శులు ఆదినారాయణ, గోవిందయ్య, జి.వెంకటేశ్వరరావు, గురుబ్రహ్మం, కామాక్షి, ప్రేమ్‌కుమార్, కోటిరెడ్డి, ప్రభూజీ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

విద్యుత్ కోతలకు నిరసనగా టిడిపి ధర్నా

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో అప్రకటిత కరెంటు కోతలకు నిరసనగా మంగళవారం టిజెపిఎస్ కాలేజి వద్ద గల సబ్ స్టేషన్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. విద్యుత్ చార్జీల బాదుడు, వైసిపి నేతల అవినీతి కారణంగా విద్యుత్ వినియోగదారులపై రూ. 57 వేల కోట్లకు పైగా భారం మోపినా సరఫరాను మెరుగుపర్చలేకపోతున్నారని పలువురు నాయకులు ధ్వజమెత్తారు. నిరసనగా నియోజకవర్గం ఇంచార్జ్ కొవెలమూడి రవీంద్ర, టిడిపి నాయకులు డాక్టర్ నిమ్మల శేషయ్య, టిడిపి నాయకులు కనపర్తి శ్రీనివాసరావు, ఈరంటి వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని నందివేలుగు రోడ్డు లోని సబ్ స్టేషన్ వద్ద జరిగిన ధర్నాలో టిడిపి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. టిడిపి ఇన్‌ఛార్జి నశీర్ అహ్మద్, టిడిపి నాయకులు దాసరి రాజా మాస్టర్, ఎల్లావుల అశోక్,షేక్ రబ్బానీ, షేక్ హుస్సేన్, జ్యోతుల

టిజెపిఎస్ కళాశాల సబ్ స్టేషన్ వద్ద కాగడాలతో నిరసన

జస్వంత్, రియాజ్,శ్రీను నాయక్,కొత్తూరి వెంకట్,సూరే శ్రీనివాసరావు, ముకుందరావు, ఎర్రంశెట్టి గిరి,యర్రగొపు నాగేశ్వరావు,గుడిపల్లి వాణి, మహంకాళి నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

ఎపి రచయితల సంఘం రాష్ట్ర నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-గుంటూరు

ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం తృతీయ రాష్ట్ర కార్యవర్గ ఎన్నికలు మంగళవారం గుంటూరు అన్నమయ్య గ్రంథాలయంలో జరిగాయి. ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా సోమేపల్లి వెంకటసుబ్బయ్య ప్రధాన కార్యదర్శిగా చలపాక ప్రకాష్, కోశాధికారిగా నానా (నారిశెట్టి సత్యనారాయణ) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షులుగా డాక్టర్ వెలువోలు నాగరాజ్యలక్ష్మి, పొన్నూరి వేంకట శ్రీనివాసులు పి.హరికష్ణారెడ్డి, ఎ.జయప్రకాష్, ఎస్.ఆర్.పథ్వీ, రాధేయ మాధవీ సనారా, బొమ్ము ఉమామహేశ్వరరెడ్డి, కార్యదర్శులుగా ఎస్.ఎమ్.సుభాని, కె.జె.రమేష్, సి.ఎన్.చంద్రేఖర్, బుర్రి కుమార్ రాజా, పి.లక్ష్మణరావు, శర్మ సిహెచ్,

ఎన్నికైన నూతన కార్యవర్గం

అలాగే కార్యవర్గ సభ్యులుగా కోపూరి పుష్పాదేవి, ఎమ్.ఆర్.వి. సత్యనారాయణమూర్తి, ఎస్.కాశీంబి, సలహా మండలి సభ్యులుగా అడిగోపుల వెంకటరత్నం, కాటూరు రవీంద్ర త్రివిక్రమ్, గబ్బిట దుర్గాప్రసాద్ ఎన్నికయ్యారు.